


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం, 22 అక్టోబర్ 2025

పేజీలు 14





## ఉద్యోగుల ప్రాణాలు గాలిలో దీపాలు..



నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఆసుపత్రి వ్యవహారం రోజురోజుకు మరింతగా దిగజారుతోంది. ప్రధానంగా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ, అడ్మినిస్ట్రేటర్లు ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పట్ల కూడా అదే నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారు. అందుకు నిదర్శనం ఈ వ్యవహారం. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోని ఇలాంటి దయనీయమైన పరిస్థితి ఉంటే, మరోపక్క రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ అత్యంత సమీపంలో ఉంది.

**పట్టించుకోని సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు**

**చోద్యం చూస్తున్న వైనంపై సర్వత్రా విమర్శలు**

**ఆసుపత్రి వ్యవహారం గాలికి వదిలేసారు**

### ఎందుకింత నిర్లక్ష్యం అని తీవ్రమైన ప్రశ్నలు

**అనంతపురం, మేజర్ న్యూస్**

ఆయన నియోజకవర్గ పరిధిలో ఏదైనా ప్రమాదం జరిగితే రోగులను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికే తరలించాల్సిన పరిస్థితి ఉంది. కానీ అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. సూపరింటెంట్ ఆర్ఎంవో అడ్మినిస్ట్రేటర్ల నిర్లక్ష్యపు పాలనతో ఆసుపత్రి వ్యవహారం పూర్తిగా రచ్చ కు ఎక్కింది. సోమవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన

03

## ధర్మవరం నియోజకవర్గంలో రూ. 6.10కోట్లతో 13 గ్రామీణ రహదారుల మంజూరు

**గ్రామీణాభివృద్ధి పట్ల ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం**

**మంత్రి సత్య కుమార్ యాదవ్**



శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ అవిశ్రాంత కృషి, నాయకత్వం ఫలితంగా ధర్మవరం నియోజక వర్గంలోని ధర్మవరం మండలంలో రూ. 6.10 కోట్ల వ్యయంతో 13 గ్రామీణ రహదారుల నిర్మాణానికి పరిపాలనా మంజూరు జారీ అయింది. ఇది గ్రామీణాభివృద్ధికి, ప్రజల సౌకర్యానికి దోహదపడే ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది. సత్య కుమార్ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామీణ రహదారుల అభివృద్ధి కోసం ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించి, పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఈ మంజూరు సాధ్యమైంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద 100% నిధులతో ఈ పనులు చేపట్టబడుతున్నాయి.

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్

మిగతా 2లో

## పోలీసు అమర వీరులను స్ఫూర్తిగా తీసుకుందాం!




**అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, ఎస్పీ జగదీష్, సంయుక్త పిలుపు**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్, ప్రజలకు సేవ చేయడంలో పోలీసు, రెవెన్యూశాఖలు కీలకం!!**

జిల్లా ప్రశాంతత, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం స్మృతి పరేడ్ నిర్వహణ, పోలీసు అమర వీరులకు నివాళులు అర్పించిన ప్రముఖులు సమాజ భద్రత, రక్షణల కోసం అసువులు బాసిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ.జగదీష్, పిలుపునిచ్చారు.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్**

మిగతా 3లో



## వరి పంటకు నీరు సరిపోతుందా... చెరువుకు హెచ్.ఎల్.సి నీరు వచ్చేనా...?

**చెరువు ఆయకట్టు కింద ఏ పంట సాగు చేయాలో అర్థంకాని పరిస్థితుల్లో రైతన్నలు**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల చెరువు ఆయకట్టు కింద ఏ పంట సాగు చేయాలో అర్థంకాని పరిస్థితుల్లో రైతన్నలు ఉన్నారు. చెరువులోని కాస్త నీరు వరి పంట సాగు చేస్తే నీరు సరిపోతుందా లేకపోతే ఏమైనా హెచ్.ఎల్.సి నీరు చెరువుకు వస్తుందా లేదా అనే ఆలోచనలో పడ్డారు. చెరువులో ఉన్న నీటితో వరి పంట సాగు చేస్తే చివరిలో నీరు సరిపోక పోతే పంట పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని రైతన్నలు తెలియజేస్తున్నారు.మరి కొంతమంది రైతన్నలు అర తడి పంటలు సాగు చేసుకోవాలని ఆలోచనలో ఉన్నారు.అయితే ఎక్కువ శాతం రైతన్నలు సొంత భూములు లేకపోవడంతో వేరే వారి భూములు పంటకు ఇంత డబ్బులు చెల్లించి పంటలు సాగు చేసుకుంటున్నారు.అలాంటప్పుడు అర తడి పంటలు సాగు చేస్తే తమకు ఎటువంటి

మిగతా 2లో

## డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఐద్వా మహిళలు!!

**డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పేషంట్లు, వారి తల్లులను మానసికంగా శారీరకంగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నాడని పలుమార్లు, ఆరోపణలు వీడియోలు వచ్చాయని, శ్రీకాంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు ఐద్వా మహిళలు, మీడియా సమావేశం!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తన, చిన్నపిల్లల హాస్పిటల్లో ఉన్న సిబ్బందిని అక్కడికి వచ్చిన పేషెంట్లను వారి తల్లులను లైంగికంగా హింసిస్తున్నాడని, పలుసార్లు ఆరోపణలు వచ్చాయని సంబంధిత వీడియోలు కూడా ఉన్నాయని కచ్చితంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి విన్నవించినట్లు ఐద్వా మహిళా నేత సావిత్రి ఎస్పీకి తెలియజేసినట్లు మీడియా సమావేశంలో అన్నారు, పూర్తిస్థాయిలో విచారణ చేయాలని డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలియజేశారు మహిళల పక్షాన తమ పోరాడుతున్నామని మహిళలను శారీరకంగా మానసికంగా హింసిస్తున్న వైద్యుడిపై వెంటనే కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ధర్మవరం నియోజకవర్గంలో రూ. 6.10కోట్లతో 13 గ్రామీణ రహదారుల మంజూరు

▸ మొదటి పేజీ తరువాయి

యాదవ్ మాట్లాడుతూ, ధర్మవరం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నేను నిరంతరం కృషి చేస్తున్నాను. గ్రామీణ రహదారులు ప్రజల జీవన విధానాన్ని మార్చే ముఖ్యమైన అంశం. పంచాయతీరాజ్ శాఖ, ఉప ముఖ్యమంత్రి సహకారంతో ఈ మంజూరు సాధ్యమైందన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో గ్రామీణ రహదారులు, విద్యుత్, తాగునీరు, ఆరోగ్యసేవలు వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తాజా మంజూరు ద్వారా ధర్మవరం మండలంలోని గ్రామాల రవాణా సదుపాయాలు మరింత మెరుగుపడనున్నాయి. ధర్మవరం మండలం గ్రామ పంచాయతీలో 7 రహదారులు, మొత్తం రూ. 3.50 కోట్ల వ్యయంతో మంజూరు. ఇందులో - పోతునాగేపల్లి, కనపల్లి, కత్తి కొట్టాల, వంటి ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణం ఉంది. ప్రతి పని దాదాపు 0.80 కి.మీ. పొడవు, 50 లక్షల రూపాయల వ్యయంతో రూపుదిద్దుకోనుంది. మరో 6 రహదారులు, మొత్తం రూ. 2.60 కోట్ల వ్యయంతో మంజూరు. చింతలపల్లి, వసంతపురం వంటి గ్రామాల్లో రోడ్లు చేపట్టబడుతున్నాయి. మొత్తం 13 పనులు, 5.60 కి.మీ. పొడవు, రూ. 6.10 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఈ పనులు ధర్మవరం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలు - చింతలపల్లి, వసంతపురం మొదలైనవాటికి చెందినవి.

## అండర్17 వాలీబాల్ విజేతలు... బాలురులో బెలుగుప్ప, బాలికలో శెట్టూరు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 17 వాలీబాల్ బాల, బాలికల డివిజనల్ లెవెల్ పోటీలు మంగళవారం జరిగాయి. ఈ పోటీలకు రాయదుర్గం నియోజకవర్గం నుండి రాయదుర్గం, గుమ్మఘట్ట, కనేకల్, బొమ్మనహాల్, హీరేహాల్, కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి కళ్యాణదుర్గం, కుందుర్పి, శెట్టూరు, కంబదూరు, బ్రహ్మసముద్రం, బెలుగుప్ప 11మండలాలు బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన ఈ పోటీలలో బాలికల విభాగంలో బెలుగుప్ప మండలం మొదటి స్థానం, కుందుర్పి మండలం రెండవ స్థానం, డి హీరేహాల్ మూడవ స్థానం బాలికల విభాగంలో సెట్టూరు మండలం ప్రథమ స్థానం, రాయదుర్గం మండలం ద్వితీయ స్థానం, గుమ్మగట్ట మండలం తృతీయ స్థానం సాధించాయి. ఈ డివిజనల్ లెవెల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాల, బాలికల జట్లు వివిధ మండలాల నుండి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈ నెల 22వ తేదీన అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గుత్తి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి, ఎంఈఓ హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యాయులు పెద్ద తిప్పయ్య, కమిటీ చైర్మన్ రుద్రయ్య, పిడి గోపాల్ రెడ్డి, డివిజనల్ కోఆర్డినేటర్, బి ఈశ్వర్ రెడ్డి టోర్నమెంట్ అబ్జర్వర్, ప్రభాకర్ పిడి ఏపీ ఎస్‌పీఈ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మున్సిపాల్టీలో కారుణ్య నియామకాలు

**మృతుల కుటుంబసభ్యులకు ఉద్యోగాలు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: స్థానిక మున్సిపాల్టీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా విధినిర్వహణలో ఉంటూ అకాల మరణం పొందిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగుల కుటుంబసభ్యులకు మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి మంగళవారం కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. వాటర్ విభాగం ఇంజనీర్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న పి. లోక్ నాథ్ రెడ్డి, పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న రామాంజినేయులు రెండు సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు. కారుణ్య నియామకాల ద్వారా వారి భార్యలైన లావణ్య, చిన్నక్క లకు ఉద్యోగం కల్పించారు. ఈ సందర్భంగా వారు సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు



ఏటీఎం నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ చేర్ పర్సన్ మరియు మున్సిపల్ కమీషనర్ లను శాలువా కప్పి, పూలబొకేలు ఇచ్చి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ మల్లికార్జున , ఏటీఎం నాగరాజు మాట్లాడుతూ పురపాలక సంఘంలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వాలని గత రెండున్నర సంవత్సరాలుగా సీఐటీయూ చేసిన పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన మున్సిపల్ అధికారులు, రాజకీయ నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణదుర్గం పట్టణంలోనే జూనియర్ కాలేజ్ ఆవరణంలో టపాసుల విచ్చలవిడిగా విక్రయాలు

**ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన టపాసుల విక్రయ కేంద్రాలు**

**మామూలు మత్తులో సంబంధిత అధికారులు**

**ప్రజా సంఘాల పాత్రికేయులను లొంగదీసుకున్న టపాసుల కేంద్రాల నిర్వాహకులు**

కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ప్రభుత్వం నిబంధనలకు వ్యతిరేకంగా టపాసుల విక్రయ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు పేర్లు చెప్పుకొని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నిబంధనలు విస్మరించి యదేచ్ఛగా టపాసులు విక్రయ కేంద్రాలు నిర్వహించడంపై స్థానిక ప్రజాసంఘాల నాయకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణములోని ప్రధానంగా ప్రభుత్వ ఉన్నత, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్ లకు ఉమ్మడిగా ఉన్న ప్రధానమైన మైదానంలో ఇలాంటి విక్రయ కేంద్రాలు నిర్వహించడం తగదు అంటూ ప్రజా సంఘాల విద్యార్థి నాయకులు పాత్రికేయులు మేధావులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై గత రెండు రోజుల



కిందట స్థానిక తహసిల్దార్ నాగరాజు, నిబంధనలు సక్రమంగా ఉన్నాయా లేదంటూ పరిశీలించారు తక్షణమే తగు చర్యలు చేపట్టి నిబంధనల ప్రకారం కేంద్రాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. సంబంధిత అగ్నిమాపక దళం పోలీస్ శాఖ రెవెన్యూ సిబ్బంది పురపాలక సంఘ అధికారులు, పర్యవేక్షణలో ఉండాలి, అయితే వీటన్నింటిని ఖండించాల్సిన ప్రజా సంఘ నాయకులు, కొంతమంది పాత్రికేయులు కూడా చూస్తూ చూడనట్లుగా వ్యవహరిస్తూ వారి లాలూచీలకు లోనైనట్లు ఆరోపణ వెలుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం టపాసుల కేంద్రాలు ఏర్పాటు చేస్తూ ప్రమాదాలు జరగకుండా చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.

## ఎస్సీ కాలనీ పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలను డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మంగళ వారం తనిఖీ చేశారు. అనంతరం డిప్యూటీ డీఈవో మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఒక్క పాఠశాల తరగతి గదిలోనే చదువుకునే వారిని మిగిలిన గదులు అసౌకర్యంగా, ఇబ్బందిగా వర్షం వస్తే వర్షం నీరు లో తరగతి గదుల్లో నిలువుండేవి. కూర్చోవడానికి వీలు లేకుండా విద్యార్థులు ఇబ్బంది పడే వారిని ఈ విషయం టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్యకు తెలపడంతో వారు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సమస్య ను తెలిపి అనంతరం పాఠశాల అదనపు గదులను మరమ్మత్తుల చేయించి విద్యార్థులు చదువుకోవడానికి అదనపు గదులు నిర్మాణాలు, మరమ్మతులకు తోడ్పాటు అందించిన టిడిపి నాయకులకు అధికారిగా నేను పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**ఉరవకొండ సిఐ మహనంది, ఎస్సై జనార్ధన్ నాయుడు**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఉరవకొండ సిఐ మహనంది, ఎస్సై జనార్ధన్ నాయుడు అన్నారు. మంగళ వారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిఐ మహనంది పోలీసులతో కలిసి పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. విధుల్లో భాగంగా ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి పోలీసులు పట్టణంలో పోలీసు సంస్మరణ వారోత్సవా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ పోలీసులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి పంటకు నీరు సరిపోతుందా... చెరువుకు హెచ్.ఎల్.సి నీరు వచ్చేనా...?

▸ మొదటి పేజీ తరువాయి

లాభం వుండదని ఆలోచనలో పడ్డారు.చెరువులో ఇప్పుడున్న కాస్త నీటికి మరికొంత నీరు వచ్చి చేరితే వరి పంట సాగు చేసుకోవచ్చని, వరి పంట సాగు చేస్తే పంట చేతికి వచ్చే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు రైతన్నలకు తగు సూచనలు సలహాలు ఇచ్చి పంట సాగుకు సహకరించాలని,పంటకు అవసరమైన సాగునీరు విడుదల చేయించాలని రైతన్నలు కోరుతున్నారు.

## శ్రీ సాయి గణేష్ ఫర్టిలైజర్స్‌కు షోకాజ్ నోటీసులు

**- మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

ఎరువుల కొనుగోలు సమయంలో రైతుకు బిల్లు ఇవ్వకుండా.. అమర్యాదగా మాట్లాడిన నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ సాయి గణేష్ ఫర్టిలైజర్స్ దుకాణం కు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ అనంతపురం డివిజనల్ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూడేరు మండలం కమ్మూరు గ్రామానికి చెందిన ఓ రైతు ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీసాయి గణేష్ దుకాణంలో రూ. 2400 ఎరువులను కొనుగోలు చేశారని, రైతు డబ్బులు చెల్లించి రసీదు అడుగగా, ఫర్టిలైజర్స్ నిర్వాహకులు అమర్యాదగా మాట్లాడి రైతుకు రసీదు ఇవ్వలేదు. దీనిపై రైతు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 18న సాయి గణేష్ ఫర్టిలైజర్స్ దుకాణం పై ఫిర్యాదు చేశారని, దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారని సహాయ సంచాలకులు తెలిపారు. ఎరువులు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించిన రైతు కు రసీదు ఇవ్వకపోవడంతో శ్రీ సాయి గణేష్ ఫర్టిలైజర్స్ దుకాణం పై ఎరువు ల నియంత్రణ ఆదేశం 1985 ప్రకారం ఉల్లంఘన కింద మూడు రోజుల లోపు వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసులు జారీ చేశామని ఆయన తెలిపారు.అనంతపురం డివిజన్ పరిధిలో ఉన్న ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందులు డీలర్లకు విధి గా రైతుల కు రసీదులు ఇవ్వాలని, ఉల్లంఘించిన దుకాణాల నిర్వాహకులపై తగు చర్యలు తప్పవని డివిజనల్ సహాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ హెచ్చరించారు.

# పోలీసు అమర వీరులను స్ఫూర్తిగా తీసుకుందాం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, కలెక్టర్ , ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. **అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, మాట్లాడుతూ..** విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నాము. విధుల్లో నిరంతరం ప్రజలు, సమాజం కోస పని చేద్దామని డి.ఐ.జి పిలుపునిచ్చారు. **జిల్లా ఎస్పీ .జగదీష్, మాట్లాడుతూ..** విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. పోలీసు నిబద్ధత, కార్యదీక్షత పట్ల చైతన్యం చేస్తున్నాం. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము.దీంతో పాటు రక్తదానం, తదితర సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాము.

ఈ నేపథ్యంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు తెలిపేది ఒక్కటే..... పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా బావించండి. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము. మా పై విశ్వాసం పెంచుకోండి. మన జిల్లాలో కూడా వివిధ కారణాలతో విధి నిర్వహణలో చనిపోయిన 10 మంది పోలీసులు, హెూంగార్డులు ఉన్నారు. వీరందరికీ పేరు పేరున, జోహార్లు అర్పిస్తున్నాను. వీరి త్యాగాలు మరువలేనివి, కుటుంబ సభ్యులు దైర్యంగా ముందుకు సాగాలని కోరుతున్నాము. రాబోవు రోజులో కూడా అమరవీరులను ఇలానే స్మరిస్తూ ముందుకు సాగుదాం. **జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తీ చేశాం.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రాణదానం చేస్తారు. అలాంటి పోలీసు కుటుంబాలకు ప్రభుత్వరం తరుపున ఎళ్లవేళలా అండగా ఉంటాం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ...ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం, అని అన్నారు. అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ప్రముఖులు, పోలీసు అధికారులు, విధి నార్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

# అనంతపురంలో, తినోడికి తిన్నంత!! అన్నదానం చేస్తే, కోటీశ్వరుడే!!

**ఉచితం మాటున, ఘరానా మోసం!!**

**సంవత్సరం అన్నదానం చేస్తే కోటి రూపాయలు మిగులుపాటు!!**

**లెక్కల, వాటాల పంపకాల్లో!!**

**తేడాలు రావడంతో స్టేషన్కు చేరిన పంచాయతి!!**

**సార్ డబ్బులు వసూలు చేస్తూ లెక్కలు చెప్పడం లేదంటూ సీఐ కి ఫిర్యాదు!!**

**అన్నదానం పేరుతో మోసాలు చేస్తూ వాటాలు లెక్కల కోసం సమన్యాయం చేయాలని స్టేషన్కు రావడంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన సీఐ!!**

**ఇంకోసారి ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారి!!**

**కుండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయేలా ఉందని సారి, చెప్పుకొని అన్నదానం దందా స్టార్ట్ చేసిన నిర్వాహకులు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదానం పేరుతో ప్రతిరోజు అన్నదానం చేస్తూ, సుమారుగా ఒక సంవత్సరం నుంచి గ్రూపుగా ఏర్పడి అన్నదానం నిర్వహిస్తున్న అన్నదాన నిర్వాహకులు, ఒక సంవత్సరంలోపే దాతల నుంచి సుమారు 89, లక్షల రూపాయలను కూడా పెట్టారు. ఆ డబ్బుల విషయంలో లెక్కలు తేడా రావడంతో సంవత్సరం నుంచి నిర్వహిస్తున్న అన్నదాన నిర్వాహకులు సమవాటాలు వేయాలని, పోలీసుల వద్దకు పంచాయతీకి వచ్చారు, పోలీసులు తీవ్ర స్థాయిలో హెచ్చరిస్తూ పదిమందికి ఉపయోగపడేలా అన్నదానాలు చేయాలి కానీ, ఇలా అన్నదానం పేరుతో కోట్లు, సంపాదిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. అన్నదానం పేరుతో మోసం చేస్తున్న వారి వివరాలు పూర్తిస్థాయిలో ఆధారాలతో మరో సంచికలో,

## 23న సీనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ ఎంపికలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానంలో ఈనెల 23వ తేదీన జిల్లా సీనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పురుషుల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గాయత్రి, గంగమ్మ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఎంపికలు జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 8 9 తేదీలలో గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ లో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, గతంలో ప్రాతినిధ్యం వహించిన బ్యాక్అప్ సర్టిఫికెట్లను తీసుకుని రావాలని వారు తెలియజేశారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు తప్పనిసరిగా తగిన సర్టిఫికెట్లలో హాజరుకావాలని తెలిపారు.

## 23న మహిళ కబడ్డి పోటీలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల కబడి మహిళా పోటీలను ఈనెల 23వ తేదీ గురువారం ఉదయం 8:30 గంటలకు ఆర్ట్స్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్. పి పద్మశ్రీ , ప్రిన్సిపాల్ అండ్ ఆర్గనైజింగ్ చైర్మన్ తెలియజేశారు. ఇందులో పాల్గొను విద్యార్థులు శ్రీ కృష్ణదేవరాయ అనుబంధ కళాశాలలో రెగ్యులర్ గా చదువుతు 17 నుండి 25 వయస్సు ఉన్న వాళ్ళు అర్హులు. ఇతర వివరాలకు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీరామ్ ఫిజికల్ డైరెక్టర్ ఫోన్ నెంబర్ 94 933 488 08 సంప్రదించాలన్నారు. కళాశాల ఎంట్రీలను 22 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల లోపు చేయించుకోవాలని సూచించారు.

## భార్యను కడతేర్చిన భర్త

**మద్యానికి బానిసై నిద్రవస్థలో ఉన్న భార్యపై గొడ్డలితో నరికి చంపిన భర్త**

**ఘటన స్థలాన్ని పరిశీలించిన రాయదుర్గం గ్రామీణ సీఐ కే.వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** వేదమంత్రాలతో ఒక్కటైన ఓ బంధం దీపావళి పర్వదినాన భార్యను గొడ్డలితో నరికి చంపిన ఘటన హీరేహాళ్ మండల పరిధిలో చోటుచేసుకుంది.... పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని మురడి గ్రామానికి చెందిన హనుమంత రాయుడు,బోయ నాగవేణి దంపతులు కూలీ పనులు చేసుకుంటూ గ్రామంలో జీవనం సాగిస్తున్నారు... ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా హనుమంతరాయుడికి మద్యానికి బానిసై, మతిస్మితం లేకుండా, భార్యతో ప్రవర్తించేవాడని, దీంతో తరచూ భార్యతో గొడవపడే, వేధించేవాడు. ఈ క్రమంలోనే సోమవారం దీపావళి పండగ పర్వదిన సందర్భంగా తన భార్య అయినా నాగవేణి తన తండ్రి ఆంజనేయులు , ఆమె పిల్లలు తో కలసి ఇంటి ఆరు బయట పడుకున్నారు... దీంతో వేకువ జామున నాగవేణి చిన్న కూతురు బహిర్గ భూమికి బయటకు పిలుచుకుని వెళ్ళింది... ఈ నేపథ్యంలో బయట పడుకుని ఉన్నా హనుమంతురాయుడు ఇంట్లో ఉన్న గొడ్డలి తీసుకుని వచ్చి ఒక్కసారిగా నాగవేణి (35) మొఖం మీద బలంగా నరకగా తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందింది... ఘటన స్థలాన్ని రాయదుర్గం గ్రామీణ సీఐ కే. వెంకటరమణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు... మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం కలరు... నిందితుడు హనుమంతరాయుడుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## జూదరుల అరెస్ట్ - రూ. 31250 నగదు స్వాధీనం-

**ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించిన పోలీసులు**



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మాడెనహళ్లి శివారులో పేకాట ఆడుతున్న 6 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ..31250. రూపాయలు నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని, నిందితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. ఈ దాడులలో పోలీసులు నాగరాజు,రంగారెడ్డి, రామాంజనేయులు మల్లికార్జున పాల్గొన్నారు..

## ఉద్యోగుల ప్రాణాలు గాలిలో దీపాలు..

▸▸ మొదటి పేజీ తరువాయి





ఆసుపత్రిలో ఉన్న ఎక్సరే విభాగానికి సంబంధించిన 29వ రూమ్ లో ఏకంగా పైన ఉన్న సీలింగ్ ఊడి కింద పడింది. ఆ సమయంలో ఉద్యోగులు పక్కకు ఉండడంతో ఎలాంటి నష్టం జరగలేదు. ఒకవేళ ఉద్యోగులు రోగులు అదే సమయంలో అక్కడ ఉంటే పరిస్థితి పూర్తిగా విషమించి ఉండేది అంటూ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొని ఉన్న అనేక సమస్యలపై కనీస స్పందన లేకపోవడంతో ఇటు రోగుల అటు ఉద్యోగుల జీవితాలు గాలిలో దీపాలుగా మారే పరిస్థితి నెలకొని ఉందని తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

**నీరు నిల్వ ఉండడంతో ఊడిన సీలింగ్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాల వద్ద పైన ఉన్న సీలింగ్ పై పిచ్చి మొక్కలు నేలరాలిన ఆకుల పెద్ద ఎత్తున చెత్త పేరుకు పోవడంతో కనీసం వర్షపు నీరు కిందికి వెళ్లే దారి కూడా లేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉంది. పర్యవేక్షించాల్సిన అధికారులు తమ కార్యాలయాలను వదలక పోవడంతో ఆసుపత్రిలో ఏమి జరుగుతుందో కనీసం తెలుసుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వారు ఉన్నారు. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు తప్పుడు నివేదికలు అందించడం కేవలం అన్ని బాగున్న విభాగాలను చూపించి మాయ చేయడంలో ఆరితేరిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కొందరి వ్యవహారంతో సమస్యలు తెలియని ఇవ్వకుండా అత్యంత జాగ్రత్తలు పడుతున్నారు. వారి నిర్లక్ష్యపు వైఖరితో ఆసుపత్రిలో మరింత దయనీయమైన పరిస్థితి నెలకొని ఉంది.

**ఉన్నతాధికారి హెచ్చరించిన పట్టించుకోని ఆసుపత్రి వర్గాలు :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని ఎక్స్రే విభాగానికి సంబంధించిన ఉన్నతాధికారులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు దృష్టికి అనేకసార్లు సమస్యను విన్నవించారు. సీలింగ్ పడిపోయే పరిస్థితి నెలకొని ఉందని నీరు కారుతున్నాయని చెప్పిన అధికారులు మాత్రం తమ మొద్దు నిద్రను వీడలేదు. ఏదైనా ప్రమాదం సంభవించి ఉంటే దానికి బాధ్యులు ఎవరు అని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో రోజురోజుకు దిగజారుతున్న వైనంపై పలు చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు.

## అనంతపురంలో రిటైర్డ్ ఉద్యోగిని మృతి.. రెండో పట్టణం పోలీసులు కేసు నమోదు విచారణ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోనీ, అరవింద నగర్ లో నివాసముండే విజయ శ్రీ 71.సం. 12, సంవత్సరాల క్రితం సిడిపిఓగా విధులు నిర్వహిస్తూ రిటైర్ అయింది మానసిక పరిస్థితి బాగా లేకపోవడం వల్ల ఈ నెల 19 వ తేదీ, మోతాదుకు మించి మాత్రలు మింగడంతో అపస్మారక స్థితిలో, పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి, తరలించారు. చికిత్స పొందుతూ నేడు విజయ్ శ్రీ చనిపోయింది కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు రెండో పట్టణ సీఐ శ్రీకాంత్ తెలియజేశారు.

## క్రీడల్లో ప్రతిభ చాటితే ఉన్నత శిఖరాలకు..



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ చాటితే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపికకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఎంపీడీవో రవి ప్రసాద్, ఎంఈఓ ఈశ్వరప్ప, వెలిగొండ ఉన్నత పాఠశాల హెచ్ఎం నారాయణస్వామి, మండలంలోని వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల హాజరయ్యారు. ఇందులో భాగంగా నిర్వహించిన షటిల్ బ్యాట్మింటన్, యోగ, చెస్, ఖో ఖో, కబడ్డీ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను డివిజనల్ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, రాఘువేంద్ర, మంజునాథ్, అశ్రాఫ్, చంద్రశేఖర్, హలీమా, నాగేంద్ర, కిరణ్ కుమార్, శర్మాస్, లక్ష్మీ కళ్యాణి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు హావలిగి, పాల్తూరు గ్రామాల్లో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పర్యటన

**నూతన పైప్ లైన్ ప్రారంభోత్సవానికి హాజరు**

**విడపనకల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేడు మండలంలో హావలిగి, పాల్తూరు గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ బిడి చిన్న మారయ్య మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా మండల కన్వీనర్ బిడి చిన్న మారయ్య మాట్లాడుతూ హావలిగి గ్రామంలో ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం రెండు గంటలకు పాల్తూరు గ్రామంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు గుర్తు చేశారు. పాల్తూరు గ్రామంలో రూ.7.40కోట్ల అంచనాతో పూర్తి చేసిన నూతన పైప్ లైన్ ను ప్రారంభిస్తారని చెప్పారు. హావలిగి, పాల్తూరు, జి మల్లాపురం, కరకముక్కల, చీకలగురికి, ఉండబండ, విడపనకల్ తో పాటు ఇతర గ్రామాల్లో ప్రతి ఇంటికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన నూతన పైపులైన్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన చేతుల మీదుగా ప్రారంభిస్తారని, మండల వ్యాప్తంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెదేపా మండల కన్వీనర్ బిడి చిన్న మారయ్య పిలుపునిచ్చారు.



## పోలీసు అమర వీరుల సంస్మరణ దినాన 15 మంది పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ .జగదీష్, ప్రత్యేక చొరవతో వారం రోజుల్లోనే సిద్ధం చేసి, డిపిఓ ఆవరణలో జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినం వేడుకలో 15 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను అందజేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్,కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయి బాధల్లో ఉన్న మాకు ఉద్యోగాలిచ్చి ఊరట నివ్వడం ఆనందంగా ఉందని... ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలకు మరియు నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన పోలీసు కుటుంబాలు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన పోలీసు కుటుంబ సభ్యులు కు, కలెక్టర్ , డి.ఐ.జి, ఎస్పీలకు ప్రత్యేక కృతజ్ఞతలు ు జి.పో.అ.సంఘం ఒకే రోజు 15 మంది పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇవ్వడం జిల్లా పోలీసు చరిత్రలో నిలిచిపోతుందని... ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్, గారికి మరియు ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాంధ్ర హరినాథ్ , లక్ష్మినారాయణలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం డిఐజి, ఎస్పీలు పలు కార్యక్రమాలు అమలు చేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది... అధైర్యపడకండి.. పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత అసాంఘిక శక్తుల చేతుల్లో చనిపోయిన నలుగురు పోలీసు కుటుంబాలకు మరియు గత ఏడాదిగా వివిధ కారణాలతో చనిపోయిన ఏడుగురు పోలీసులు మరియు ఆరుగురు హోంగార్డుల కుటుంబాలకు కలిపి మొత్తం రూ. 1.40 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

## శనీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఘన సన్మానం చేసిన శనీశ్వర ఆలయ ట్రస్ట్ సభ్యులు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోని పావగడ తాలూకాలో పవిత్రమైన శనేశ్వర ఆలయంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎమ్మెల్యే ప్రాణ స్నేహితుడు రాజగోపాల్, కళ్యాణి వైన్స్ అధిపతి గోపి, మంగళవారం శనేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శనేశ్వర ఆలయం ట్రస్ట్ సభ్యులు ఎమ్మెల్యే కు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సుభిక్షంగా ఉండాలని, ప్రతి మనిషి ఆధ్యాత్మిక సన్నిధిలో మెలగాలని, శనేశ్వరుని వేడుకుంటున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. శ్రీ శబరిమలై స్వామి మాల వేసుకున్నానని, ప్రతి ఆలయాలను దర్శించుకోవడంతోపాటు, నియోజకవర్గం లో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతోనే మానవునికి ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తాలూకా ఆఫీస్ కాంపౌండ్ నందు ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం దగ్గర కార్యక్రమములో కళ్యాణదుర్గం డిఎస్పీ రవి బాబు, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పోలీసు అమరవీరుల స్మారక స్థూపానికి పుష్ప గుచ్ఛముతో నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యజించిన అమరవీరులను స్మరించుకోవడం వారికి నివాళులర్పించడం పౌరులుగా మన ప్రథమ కర్తవ్యం అని వారి త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లింగ ప్రసాద్, వినియోగదారుల సంఘ అధ్యక్షులు చల్లారాజశేఖర్ చౌదరి, రిటైర్డ్ రైల్వే జడ్జి కరణం రాజశేఖర్, ఓబుళ రాజు, రోజ్లీ రాజేష్ కార్యక్రమములో పాల్గొన్నారు.

# ఇండస్ హాస్పిటల్ శరగోపం









**మరో నోటీస్ ఇవ్వడంతో పాటు చార్జ్ షీట్ ఫైల్ చేయకుండా జాప్యం చేయడంలో గల ఆంతర్యం ఏమిటో మరో కథనంలో..**

**చలానా చెల్లించకుండానే సెల్లార్ నిర్మాణం...**

**ఒక నోటీసుకు మాత్రమే పరిమితమైన టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**స్వామి భక్తి చాటుకోవడంలో పోటీపడుతున్న సచివాలయ సిబ్బంది..**

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

అనంతపురం నగరపాలక సంస్థలోని కొందరి అధికారుల తీరువల్ల నగరపాలక సంస్థ ఆదాయానికి లక్షల్లో గండి పడుతొంది. పూర్వీకుల ఆస్తిగా వచ్చిన పేదోడి ఇంటికి మాత్రం ఇంటి గుత్తల చెల్లింపు విషయంలో ముక్కు పిండి మరి వసూలు చేసే నగరపాలక సంస్థ అధికారులు లక్షలకు లక్షలు చలానా చెల్లించకుండా యదేచ్ఛగా నిర్మాణాలు సాగించే బడ బాబులకు మాత్రం జి హుజూర్ అంటూ దాస్యం చేస్తున్నారు. ఔను.. ఇది నిష్ఠూర సత్యం. అనంతపురం బళ్లారి బైపాస్ సమీపంలోని టీవీఎస్ షోరూం సమీపంలో ఇండస్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతోంది. అసలు ఈ భవన నిర్మాణానికి సెల్లార్ అనుమతి లేదు. అయినప్పటికీ యజమాని మాత్రం సెల్లార్ నిర్మించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సెల్లార్ నిర్మించాలంటే తప్పనిసరిగా టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. లక్షల్లో చలానా చెల్లించి నిర్మాణం చేపట్టాలి. అయితే తెలివి మీరిన యజమాని మాత్రం స్థానిక సచివాలయ సిబ్బందిని, టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రలోభాలకు గురిచేసి బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నాడు. నగర ప్రజల పన్నులతో వేతనాలు తీసుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొడుతూ.. అమ్యామ్యాలు ఇచ్చిన ఆ యజమాని పట్ల మాత్రం స్వామి భక్తి చాటుకుంటున్నారు. లేదనకుండా ఒక నోటీసు మాత్రమే ఇచ్చి ఇప్పటివరకు ఆ పక్కకు వెళ్లనేలేదని తెలిసింది. మరో నోటీస్ ఇవ్వడంతో పాటు ఛార్జ్ షీట్ ఫైల్ చేయకుండా జాప్యం చేయడంలో గల ఆంతర్యం ఏమిటో.. **మరో కథనంలో.**

# ఒంటి గంటకే మూసేస్తున్నారు..

**- ఫార్మసీ అధికారుల ఇష్టారాజ్యం - చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు - అవస్థలు పడుతున్న రోగులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఫార్మసీ అధికారులు తమ ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ రోగులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్, ఆర్ఎంఓ అడ్మినిస్ట్రేటర్ లు ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేయడంతో వీరు ఆడింది ఆట పాడింది పాటగా కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకే ప్రధాన ఫార్మసీ విభాగాన్ని ఏకంగా ఒంటిగంటకే మూసివేశారు. ఆసుపత్రిలోని ఫార్మసీకి చేరుకున్న రోగులకు ఈ కౌంటర్ మూసివేయబడింది పక్కన కౌంటర్ లో తీసుకోండి అంటూ ఉచిత సలహాలు అందిస్తూ రోగులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఫార్మసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఇలాంటి పరిస్థితి కొనసాగు తోందని ఆరోపిస్తున్నారు. ఫార్మసికి సంబంధించిన సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం కనీసం ఫార్మసీని పర్యవేక్షించక పోవడంతో రోజురోజుకు మరింతగా పరిస్థితి దిగజారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసారని దీంతో పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అందరూ కలిసి కట్టుగా కనకదాసు జయంతి, విగ్రహావిష్కరణ చేద్దాం

**- ఎమ్మెల్యే అమిలినేని**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న కురుబల ఆరాధ్యుడు భక్త కనకదాసు జయంతి వచ్చే నెల 8వ తేదీన నిర్వహిస్తోందని అదే రోజున కంబదూరు రింగ్ రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నట్లు యువ నాయకుడు విద్యా, ఐటీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించేలా ఆయనని కూడా ఆహ్వానించి రాష్ట్ర పండుగల నిర్వహించుకుందామని కురుబ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక నందు నియోజకవర్గంలోని కురుబ కుల బాంధవులు, కురుబ సంఘాల నాయకులతో ఎమ్మెల్యే అమిలినేని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు సర్కిల్ కూడా అభివృద్ధి చెందేలా అక్కడే ఒక బస్ స్టాప్ ఏర్పాటు చేసి కనకదాసు సర్కిల్ బస్టాప్ గా నామకరణం చేద్దామని, అలాగే బళ్లారి మిట్ట నుంచి వాల్మీకి సర్కిల్, కనకదాస సర్కిల్ మోడల్ స్కూల్ వరకు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చేలా చూడాలని, కురుబల సాంప్రదాయం ప్రకారం విగ్రహావిష్కరణ చేసేలా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.



## బంకులు తొలగించాలని వాహనదారుల బెదిరింపులు : చిరు వ్యాపారులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపాన రహదారి ప్రక్కన గల ఏర్పాటు చేసుకున్న తోపుడు బండ్లు, బంకులను తొలగించాలని పలువురు వాహనదారుడు తమపై దాడికి దిగి బెదిరిస్తున్నారని, వారి నుంచి రక్షణ కల్పించాలని పలువురు చిరు వ్యాపారులు సోమవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారి పక్కన గల హై స్కూల్ సమీపాన జీవనోపాధి నిమిత్తం వేలాది రూపాయలు వెచ్చించి తోపుడు బండ్లు, బంకులు ఏర్పాటు చేసుకున్నామని, రెండు రోజుల క్రితం తమ దుకాణాలను తొలగించాలంటూ వాహన దారులు దౌర్జన్యాలకు పాల్పడడం జరిగిందన్నారు. వాటిని తొలగించకపోతే మీ అంతు చూస్తామని బెదిరించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు వాపోయారు. తమ జీవనోపాధి నిమిత్తం తమ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం నాయకులు శ్రీనివాసులు, పకీరప్ప, నాయుడు, రాధాకృష్ణ, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్నవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి 50వేల విరాళం అందించిన డాక్టర్ బత్తల హరిప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా : పెనుకొండ నియోజకవర్గం లోని గోరంట్ల నందు బస్ స్టాండ్ సర్కిల్ లో ఈనెల 26న ఆదివారం స్వాతంత్ర సమరయోధుడు వడ్డె



ఓబన్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు బత్తల హరి ప్రసాద్ ను వడ్డె ఓబన్న కమిటి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. ఆ రోజున జరిగే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయుచున్న వడ్డెర కుటుంబ సభ్యులకు భోజనం ఏర్పాటు కోసం తనవంతుగా, డా .బత్తల హరిప్రసాద్ రూ.50 వేలు వడ్డె ఓబన్న కమిటి సభ్యుల కు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డె ఓబన్న కమిటీ సభ్యులు అంజినప్ప, సుధాకర, హనుమన్న, రామంజి, అమర్నాథ్, శ్రీనివాసులు, సైదాపురం రమణ, గంగాధర, దేరంగుల వెంకటరమణ, నాగేశ్వరావు, వెంకటరమణ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అపరిశుభ్రంగా గ్రంథాలయ ఆవరణ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథా లయానికి ప్రహరీ గోడ నిర్మించకపోవడంతో గ్రంథాలయ ఆవరణలో చెత్తాచెదారాలు, మలమూత్ర విసర్జన లతో దుర్గంధ భరితంగా మారింది. అలాగే స్థానిక ఆటోలు అడ్డుగా ఉంచడం, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, ఈ విషయమై అధికారులు తగు చర్యలు తీసు కోవాలని పలువురు పాఠకులు తెలిపారు. పేరులోని ఆలయం కలిగి ఉన్న గ్రంథా లయం ప్రశాంతతకు, పరిశుభ్రతకు నిల యంగా ఉండాల్సి ఉండగా, తుంటరులు చెత్తాచెదారాలు వేయడం, ఆవర ణలోని మలమూత్ర విసర్జన చేయడంతో గ్రంథాలయం ఆవరణ దుర్గంధ భరితంగా మారిందని, తద్వారా పఠనా శక్తి, ఏకాగ్రత కోల్పోతున్నామని, సంబంధిత అధికా రులు తక్షణమే గ్రంథా లయ ఆవరణను పరిశుభ్రంగా చేయా లని, రక్షణ నిమిత్తం ప్రహరీ గోడ నిర్మించాలని వారు కోరారు. ఈ విషయమై గ్రంథాలయ అధికారి బొజ్జయ్య నాయక్ మాట్లాడుతూ గ్రంథా లయానికి సుమారు 43 వేల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మించడానికి ప్రభుత్వం అనుమ తులు ఇవ్వడం జరిగిందని, సత్వరమే ప్రహరీ గోడ నిర్మా ణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివి

**సమాజ ప్రశాంతత- ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు: కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, పోలీసుల త్యాగాలను గుర్తించుకొని విధుల్లో పునరంకితం అవుదామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల స్మృతి పరేడ్ నిర్వహించారు. సాయుధ బలగాల నుండీ కలెక్టర్, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. సమాజ అభివృద్ధిలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నానన్నారు. పోలీస్ అంటే ఒక రక్షణ, ఒక భద్రత, ఒక సేవ చేసే గుణమమని కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు.

**అనంతరం ఎస్పీ సతీష్ కుమార్ ప్రసంగిస్తూ..** అమరులైన పోలీసుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించుకొని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిని ఎందుకు చేసుకుంటున్నామంటే 1959 సంవత్సరం అక్టోబర్ 21 న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఇందులో డిఎస్పి ర్యాంక్ ధరమ్ సింగ్ తో పాటు పది మంది సిఆర్పిఎఫ్ బలగాలు చైనా వారితో పోరాడుతూ వీరమరణం పొందారన్నారు. అప్పటి నుండీ ప్రతీ ఏటా సంస్మరణ దినం జరుపుకుంటున్నాం అని, శిబిరాలు పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. **కారుణ్య నియామకం పత్రాలు, చెక్కు అందజేసిన కలెక్టర్ ఎస్పీలు:-** పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యాలతో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక కింద హెూంగార్డులుగా నియమిస్తూ వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్,ఎస్పీ లు నియామక పత్రాలను అందజేశారు.ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సిఐ పావని కుమార్ కుటుంబానికి రూ,10,000ల చెక్కును అందజేశారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా, తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రి మరియు అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఆర్డీవో సువర్ణ , ఏవో సుజాత, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు, డీఎస్పీలు శ్రీనివాసులు , డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, హేమంత్ కుమార్, ఆదినారాయణ, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ వలి, మహేష్, రవికుమార్,రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు సూర్యకుమార్, సిఐలు సురేష్, శ్రీనివాసులు , శివాంజనేయులు , ఆర్ఎస్ఐలు వీరన్న ,వెంకటేశ్వర్లు ,ప్రదీప్ సింగ్, ప్రసాద్ , పోలీస్ కుటుంబాలు, సిబ్బంది పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## అధికారులతో ఎమ్మెల్యే కందికుంట సమావేశం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పట్టణ సీఐ డి వి నారాయణరెడ్డి, ఆర్టీసీ డిఎం మైనుద్దీన్, ఎంపీడీవో పోలప్ప, ఎంఈఓ చెన్న కృష్ణ, ఇతర అధికారులతో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సమీక్ష సమావేశం



ఏర్పాటు చేశారు. పట్టణం లోని బాలికల ఉన్నత, కళాశాల దగ్గర ఫోర్ (కార్లు) వీలర్ వాహనదారులు ఏర్పాటు చేసుకున్న ట్యాక్సీ స్టాల్ ను ఆడపిల్లల భద్రత విషయంలో భాగంగా ప్రభుత్వ అధికారులు గౌరవ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గర్ల్స్ కాలేజ్ ఎదురుగా ఉన్న టాక్సీ స్టాండ్ ను తాసిల్దార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న టాక్సీ స్టాండ్ లు కదిరి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో టాక్సీ వాహనదారులందరూ స్టాండ్ అక్కడ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం పట్టణానికి నలువైపులా కూరగాయల మార్కెట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్చించి తగిన స్థలం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం పట్టణంలో కొలిమి మార్కెట్ దగ్గర జనావాసాలలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా మటన్ మార్కెట్ వ్యాపారస్తుల తో మాట్లాడి జంతు వైద్యశాల ఊరి బయట ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవలసిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ప్రవేటు ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న చారుపల్లి బాబు ఆదివారం గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని హిందూ పురం పార్లమెంట్



సోషల్ మీడియా కోఆర్డినేటర్ హేమలత పరామర్శించి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ధర్మవరం మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక వై కాపా నాయ కులు మీ సేవా చంద్ర బాధితుల పరామర్శించి ఐదువేల రూపాయలు అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పై మాజీమంత్రి పల్లె ఆరోపణలు అర్థ రహితం

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పై మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదని వైసీపీ నాయకులు ఖండించారు. మంగళవారం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ఆవరణంలో మండల కన్వీనర్ లక్ష్మారెడ్డి.విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ హయాంలో పుట్టపర్తి నియోజకవర్గం అభి వృద్ధి చెందింది. గత 30 సంవత్సరాలుగా అనేక పదవులు పొంది ఏమి చేశారని ప్రశ్నించారు. ఈనాడు పుట్టపర్తి చుట్టూ జాతీయ రహదారులు,193 చెరువు లకు నిధులు మంజూరు చేయించిన ఘనత మాజీ ఎమ్మెల్యే



శ్రీధర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే పై వ్యక్తిగత ఆరోపణలు మాని అభివృద్ధి చేసి చూపించాలన్నారు. చిన్న,చిన్న ఉద్యో గాలు ఇచ్చాడే తప్ప వారికి ఇబ్బందులు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా అర్ధం లేని ఆరోపణలు మాని అభివృద్ధి వైపు పయనించాలని హితవు పలికారు. సమావేశంలో నాయకులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, శివారెడ్డి, మైనార్టీ నాయకులు షామీర్ భాష, అంజినప్ప, నిషార్ అహ్మద్, కేశవ, జగన్ రెడ్డి,నాగప్ప, చౌడేపల్లి రఘు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## పుట్టపర్తి అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేద్దాం..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మౌర్య భరద్వరాజ్ ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.మంగళవారం జేసి కార్యాలయానికి ఎమ్మెల్యే పల్లె సింధూర తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి స్థానిక కూటమి పార్టీల నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వారాజ్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా అభివృద్ధికి అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని ,అందుకు మీ సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వారాజ్ ను కోరారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా మీ పాత్ర ఎంతో అవసరమని, అందుకు మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే పల్లె సింధూర జాయింట్ కలెక్టర్ కు తెలిపారు.

# గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

**అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఏర్పాటు.**
**-సమీక్షా సమావేశం లో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు.**

**మడకశిర, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోఉన్న బేగార్లపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారతదేశ తొలి దళిత ఉపప్రధాని డాక్టర్ బాబూజగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాలకు రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయేలా ఒక సువర్ణ అధ్యాయంలా మిగిలిపోవాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద మంగళవారం అధికారులు అదేవిధంగా నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక పట్టణంలో ఉన్న తన క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించి తొలుతగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో విగ్రహావిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు నియోజ కవర్గంలోని కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాల న్నారు. నియో జకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతిఒక్కరు రానున్న రోజుల్లో భారీఎత్తున జరగనున్న అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహా విష్కరణ కార్యక్రమానికి కూడా అదే స్ఫూర్తితో సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.




అనంతరం ఆముదాల గొంది గ్రామ పంచాయతీ పరిధిలోని 8 గ్రామాల అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, రాష్ట్ర కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ నాగరాజు, అధికారులు,, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్ కు ఘన నివాళులు

**కల్లితండాలో అమరవీరుల దినోత్సవ వేడుకలు**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అమరవీరుల దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాలు మేరకు మండలం పరిది లోని కల్లితండా గ్రామంలోని వీర జవాన్ మురళీ నాయక్ ఘాట్ వద్ద సీఐ బోయ శేఖర్, ఎస్ ఐ లు రామచంద్ర, ఉమాదేవి పోలీస్ సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు. అలాగే పోలీస్ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అలాగే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ మురళీనాయక్ స్మృతిని గౌరవించి, ఆయన వీరత్వం దేశం కోసం చేసిన సేవకు గుర్తుగా ఆయన సమాధి వద్ద పుష్పాంజలులు అర్పించి మా గాఢమైన గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను కలసి మనస్పూర్తిగా సానుభూతి వ్యక్తం చేసి, వారికి ధైర్యం చెప్పాము. దేశం ఎప్పటికీ ఆయన పరమ త్యాగాన్ని స్మరించుకుంటుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పరిటాల స్వగ్రామం వెంకటాపురంలో ఘనంగా దీపావళి వేడుకలు..

## దీపావళి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు ఎమ్మెల్యే సునీత స్వగ్రామం వెంకటాపురంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దంపతులతో పాటు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర ఇతర కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత పరిటాల రవి చిత్ర పటం వద్ద దీపాలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం తన మనవుడు జూనియర్ రవీంద్ర, మనవరాలు అమైరా రవీంద్రతో పాటు ఇతర చిన్నారులతో ఆమె మతాబులు, తారాజువ్వలు, చిచ్చుబుడ్డి, కాకరపువ్వొత్తులు కాల్చారు. కుటుంబ సభ్యులతో పాటు తన క్యాంప్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది ఎంతో సందడిగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించి.. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

## హాస్టల్ విద్యార్థుల నడుమ దీపావళి సంబరాలు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ, మరియు కేజీ.బీ.వీ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులతో కలసి దీపావళి సంబరాలను సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో గోరంట్ల పోలీసులు జరుపుకున్నారు. గోరంట్ల సీఐ శేఖర్ తన సిబ్బందితో వెళ్లి ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులతో పాటు, కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినిలతో కేక్ కట్ చేసి పిల్లలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంచి పెట్టారు. పిల్లల మధ్య సంబరాలు జరుపుకుని వారి చేత టపాసులు కాల్పించి వారిలో సంతోషాన్ని నింపారు, దీపావళి పండుగకు గ్రామాలకు వెళ్లలేకుండా ఉన్న పిల్లలకు తామున్నమంటూ భరోసా కల్పిస్తూ కుటుంబసభ్యులు పాత్ర పోషించారు. దీపావళి పర్వదినాన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన జిల్లా పోలీసుల తీరుపట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## శాంతి భద్రతలను భంగపరిచే పనులను సహించం : ఎస్సై

**రామగిరి మేజర్ న్యూస్:** విగ్రహాలను దెబ్బతీయడం లాంటి సంఘటనలు సమాజంలో శాంతి భద్ర తను భంగపరిచే పనులు అని రామగిరి ఎస్సై సుధా కర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరి మండలంలోని పేరూరు గ్రామంలో వడ్డే ఓబన్న విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు డామేజ్ చేసిన ఘటనపై పోలీస్ కేసు నమోదు చేయబడింది అని ఆయన తెలిపారు. ఓబన్న విగ్రహాన్ని సందర్శించి ఈ ఘటనపై ఆరా తీశారు. సమాజంలో కొన్ని అనివార్య కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయని అందువల్ల గ్రామ ప్రజలంతా అపోహలకు లోను కాకుండా సంయమనం పాటించి పోలీసులు పై నమ్మకం ఉంచి శాంతి భద్రత కాపాడడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.



## విద్యుత్ ఘాతంతో వెల్డింగ్ కార్మికుడు మృతి

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆటోనగర్లో మంగళవారం వెల్డింగ్ పనిచేస్తూ విద్యుత్ ఘాతానికి గురై వెల్డింగ్ కార్మికుడు బాబా ఫక్రుద్దీన్ (50) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది . స్థానికులు పోలీసు లు తెలిపిన వివరాల మేరకు కురుగుంట గ్రామానికి చెందిన బాబా ఫక్రుద్దీన్ ఆటోనగర్ వద్ద ఉంటూ వెల్డింగ్ పనులు చేస్తూ జీవనం సాగించేవాడని మంగళవారం విధులలో భాగంగా ఆటోనగర్లో రేకుల షెడ్డు కు వెల్డింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు . మృతుడు బాబా ఫక్రుద్దీన్ కి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని బాయ్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలిపారు . కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు



## విద్యుత్ దీపాలు లేక ప్రజల ఇక్కట్లు

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పలు చోట్ల విద్యుత్ వీధి దీపాలు లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. దీపావళి రోజు కూడా వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రధాన రహదారులలో సందులలో వీధి దీపాలు లేని కారణంగా పాదచారులకు ద్విచక్ర వాహనంలో వెళ్లే వారికి వీధి కుక్కలు సైరవారం చేస్తూ వెంటపడుతున్నాయని కొందరు వాపోతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు వీధులలో వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయంపై అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని ఆ వీధి ప్రజలు చెబుతున్నారు. నెలల తరబడి విద్యుత్ దీపాలు లేకుంటే అనేక విదములైనటువంటి ఇబ్బందులకు ప్రజలు గురికావాల్సి వస్తుంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు గుర్తించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## చెస్ లో ప్రతిభ చూపిన రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అశోక్ నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా నిర్వహించిన అనంతపురం అర్బన్ మండల చెస్ సెలక్షన్స్ 2025 లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు.
అండర్ 17 బాలికల విభాగం ప్రథమ స్థానం అతీబా అఫ్నా,
అండర్ 14 బాలుర విభాగం2వ స్థానం పర్వేజ్,4 వ స్థానం హర్షిత్,
అండర్ 14 బాలికల విభాగం 5వ స్థానం హర్షియ అంజుమ్ లు నిలిచారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్స్ రఘు, గురు, లోకేష్, చెస్ కోచ్ మెహరాజ్ తదితరులు అభినందించారు.

## దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో, తన కుటుంబసభ్యులతో కలిసి దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.



## విద్యా రంగంలో విశేష గుర్తింపు

**సిల్వర్ లైన్ స్కూల్‌కు 'ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్' పురస్కారం**

**కొత్త చెరువు, మేజర్ న్యూస్:** విద్యా రంగంలో అత్యుత్తమ సేవలు, నిబద్ధతకు గుర్తింపుగా, కొత్తచెరువు లోని సిల్వర్ లైన్ స్కూల్ కి ప్రతిష్టాత్మకమైన 'కంపానియన్‌షిప్ కమ్యూనిటీ ఛేంజ్‌మేకర్ (%జజజ%) అవార్డ్స్ 2025' ను కైవసం చేసుకుంది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకలో, పాఠశాల 'ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్' విభాగంలో సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సంస్థ ఈ అవార్డును అందుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఇంతియాజ్ హాజరయ్యారు. %జజజ% వ్యవస్థాపకులు షబ్బీర్, బీఆర్ సిరాజ్ లతో కలిసి ఆయన విజేతలకు పురస్కారాలను అందజేశారు. సిల్వర్ లైన్ స్కూల్ తరపున ఈ అవార్డును పాఠశాల కరెస్పాండెంట్ ఖాజీ షాకీరా అందుకున్నారు. పాఠశాల విద్యారంగంలో చేసిన కృషిని, ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడాన్ని ముఖ్య అతిథులు కొనియాడారు.

**సేవా కార్యక్రమాలకూ ప్రశంసలు**

విద్యా రంగంలో విశేష కృషికి తోడు, సామాజిక సేవలో సిల్వర్ లైన్ స్కూల్ భాగస్వామ్యాన్ని ఈ వేదికపై ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్యంగా, 2024లో విజయవాడ వరద బాధితులకు నిధులు అందించడంలో పాఠశాల చూపిన ఉదారతను మరియు మానవతా దృక్పథాన్ని చూపించినందుకు గాను ఖాజీ షాకీరా ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డు, సిల్వర్ లైన్ స్కూల్ కేవలం విద్యాపరంగానే కాక, సమాజం పట్ల తమ బాధ్యతను కూడా చాటుతోందని నిరూపించింది.








## రిటైర్డు ఉద్యోగుల గ్రాట్యూటి ఇవ్వాల్సిందే

**కదిరి, మేజర్ న్యూస్:** 2024 నవంబర్ నెల నుండి పదవీ విరమణ చేసిన, సర్వీసులోచనిపోయిన ఏపిఎస్ ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు గ్రాట్యూటి, చివరి ఆర్జిత లీవ్ ల రొఖ?ము నుముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చేందుకు ప్రకటన చేసివున్నట్టయితే ఎన్నోకుటుంబాలు దీపావళి కి సంతోషపడేవని కదిరి ఏపిఎస్ ఆర్టీసీ రిటైర్డు ఉద్యోగుల సంఘం ప్రధాన సలహా దారుడు హరిమోహన్ తెలిపారు. రిటైర్డు ఉద్యోగుల మెడికల్ బిల్లులు, హయ్యర్ ఫించన్ మంజూరు లాంటి సమస్యలు చర్చించలేదని వాపో యారు. 2023 లో గ్రాట్యూటి, లీవ్ ల వ్యత్యాసము మొత్త ములు కూడా ట్రెజరీ లో అప్లోడు చేశారని, వాటి డబ్బులు పెండింగ్ లో వున్నాయన్నారు. ముఖ్యమంత్రి దీపావళికి విడుదల చేసిన ప్రకటనలో పదవీ విరమణ ఉద్యోగుల బాకీలపై ప్రకటన చేయకపోవడము పట్ల రిటైర్డు ఉద్యోగులు, సర్వీసులో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల వారు తీవ్ర నిరాశపడి వున్నారని హరి మోహన్ పేర్కొన్నారు.

## భారత్ పై అమెరికా వేస్తున్న సుంకాలు ఎత్తివేయాలి




**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** భారతదేశం పై అమెరికా వేస్తున్న సుంకాలు ఎత్తివేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్లో ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ నెల నుండి భారతదేశం పై అనేక సుంకాలను వేస్తున్నాడు. వ్యవ సాయ రంగం, టెక్స్టైల్స్ రంగం, ఆక్వా పరిశ్రమపై దాదాపు 50 శాతం సుంకాలను వేస్తున్నాడని వాటిని రద్దు చేయకపోగా . వాణిజ్య పన్నుల పైన అధిక భారం మోపుతున్నారు. వీటిని వ్యతిరేకించడానికి చేతకాక అమెరికా ఆర్థిక సంక్షోభం ఒకవై పున ఉంటే వారికే వత్తాసు పలుకుతు న్నారు. వస్త్ర పరిశ్రమ పైన అనేక పరిశ్రమలపై వేస్తున్న సుంకాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, జగన్మోహన్. రామ్మోహన్, బాబ్జాన్, సుధాకర, కృష్ణా నాయక్, శివప్రసాద్, మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, రామాసి నాయక్, చంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ఘన సన్మానం

### లింగాయతులను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తా.. ఎమ్మెల్యే రాజు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** లింగాయతులను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. లింగాయతులను ఓబీసీ అంశాన్ని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు ని అనంతపురంలో ఎస్సార్ గ్రాండ్ హోటల్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరశైవులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. లింగాయతులను ఓబీసీలు చేర్చే దిశగా కృషి చేస్తానని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రంలో ఉన్న బీసీమంత్రులతో చర్చిస్తామని ఆయన తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే లింగాయతుల అంశాన్ని గుర్తించి, ఓ బి సి చర్చింపు దిశగా పరిశీలన చేపట్టిందని పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. ఒక బీసీ మహిళ అయిన నన్ను మొట్టమొదటిసారిగా వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా ఇచ్చినందుకు మొదటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, నాకు పోస్ట్ రావడానికి సహకరించిన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవిఎం కమిటీ చైర్మన్,సభ్యులకి, అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లా చైర్మన్, సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు స్వప్న పేర్కొన్నారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర సాధికారిక మెంబర్ శివరాజు, ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లికార్జున, ఏఐవిఎం అధ్యక్షుడు శివానంద, స్వచ్ఛభారత్ డైరెక్టర్ మంజునాథ్, గుత్తి ఎక్స్ ఎంపీపీ వీరేష్, అనంతపురం జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శరణ్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన దాదెం శరణ్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు వారి కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మొదటగా ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పాలపాటి దీన్ని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారి దాదెం శరణ్య రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబాయి పాఠశాల యందు విద్యార్థి నీయులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు బ్రెడ్ పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ చిన్నారి దాదెం శరణ్య రెడ్డి కి భగవంతుని ఆశీస్సులు నిరంతరం ఉండాలని ఆశీర్వదించారు.



## రహదారి భద్రత కోసం వాహన తనిఖీలు

**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బిటి క్రాస్ జాతీయ రహదారిపై వద్ద మంగళవారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. రహదారిపై ప్రయాణిస్తున్న వాహనదారుల లైసెన్సులు బీమా, వాహన పత్రాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలపై పోలీసులు విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వాహనదారులపై తగిన చర్యలు తీసుకున్నాం. రహదారి భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలి. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, సరైన పత్రాలు కలిగి ఉండడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని తెలిపారు. రహదారిపై నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. వాహనదారులు సురక్షితంగా ప్రయాణించి గమ్యాన్ని చేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పీ. గూగుల్ మధ్య ఒప్పందం చారిత్రాత్మకం

### జడ్పీటీసీ ఉమేష్



**అగలి మేజర్ న్యూస్ :** విశాఖపట్టణంలో గూగుల్ అతి పెద్ద భారీ ఏఐ హబ్ ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కీలకమైన అంతర్జాతీయ ఇంటర్నెట్ గేట్ వేగా రూపాంతం చెందనుందని జడ్పీటీసీ ఉమేష్ మంగళవారం పత్రిక సమావేశంలో తెలిపారు. దీంతో దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేయనుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఏపీని ప్రపంచ చిత్రపటంలో నిలపడంతో పాటు, సంస్కరణల రారాజుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీర్తి గడించారని ఆయన తెలియజేశారు. ఆంధ్ర ప్రదేశ్ కు గూగుల్ ను తీసుకొచ్చి డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా సరికొత్త అధ్యాయానికి నాంది పలకడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కీలక పాత్ర పోషించారని అయన కొనియాడారు. ఏపీ, గూగుల్ మధ్య ఢిల్లీలో జరిగిన ఒప్పందం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తన ఆంగ్ల భాష ప్రావీణ్యంతో సబికులను ఆకట్టుకోవడం.. తెలుగు ప్రజలు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై లోకేష్ బాబుకున్న చిత్తశుద్ధిని తెలియజేసిందన్నారు. ఆనాడు హైదరాబాద్ ను హైటెక్ సిటిని నిర్మంచి దేశ పటంలో నిలుపగా రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టి, దీపావళి పర్వదినాన విశాఖలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి అయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుంజేపల్లి చెరువు సమీపాన సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కృష్ణా పురం గ్రామానికి చెందిన శేషయ్య (45), కృష్ణ (45) అనే వ్యక్తులు మృతి చెందారు. గ్రామస్తులు పోలీసుల కథనం మేరకు... బుక్కపట్నం మండలం కృష్ణాపురానికి చెందిన శేషయ్య, కృష్ణ అనే వ్యక్తులు పండగ పూట టపాసులు కొనడానికి ముదిగుబ్బకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గుంజే పల్లి చెరువు వద్ద వేగంగా వచ్చిన జెసిబి ని ఢీకొనడంతో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారన్నారు. ముదిగుబ్బ నుండి వీరు ఇరువురు ద్విచక్ర వాహనంలో వస్తుం డగా కృష్ణాపురానికి చెందిన మోహన్ అనే వ్యక్తి సంకేపల్లి క్రాస్ వద్ద వీరి ద్విచక్ర వాహనం ఎక్కడ జరిగిందని ప్రమాదంలో అతనికి స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్టకు విచ్చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ఆహ్వానం



**కదిరి, మేజర్ న్యూస్:** గాండ్లపెంట మండలం చిన్నమిట్ట వద్ద నిర్మించిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం ప్రారంభోత్సవం స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని కోరుతూ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి తిరుపతి విమానాశ్రయంలో వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 6 తేదీ నుండి పదవ తేదీ వరకు అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, వైసిపి సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, వైసిపి సత్యసాయి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నరసింహ గౌడ్, మాజీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, రఘునాథరెడ్డి తదితరులు ఉన్నారు.

## మద్యం షాపులను తనిఖీ చేసిన జిల్లా ఎక్సైజ్ అధికారులు

### డిప్యూటీ కమిషనర్ శ్రీరాములు



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న రెండు మద్యం షాపులను జిల్లా డిప్యూటీ కమిషనర్, ప్రొఫెషన్ ఎక్సైజ్ అధికారి శ్రీరాములు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయా లేదా అని వారు తనిఖీ చేశారు. యాప్ ద్వారానే మద్యం విక్రయాలు జరపాలని మద్యం షాపుల యజమానులకు వారు సూచించారు. మద్యం కొనుగోలుదారులు ఈ యాప్ ద్వారా తనిఖీ చేయవచ్చునున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ శ్రీరాములు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి సిబ్బందికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గురించి వివరించారు. అదేవిధంగా కర్ణాటక మద్యం అక్రమ అమ్మకాలకు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళి కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశు లు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయం చేస్తానంటూ మోసం...!

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తలమర్లవాండ్లపల్లి పంచాయతీలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కె.బయప్ప ఇన్స్టాగ్రామ్ లో హర్షసాయి ఫౌండేషన్ పేరుమీద ప్రకటన చూసి వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం పరిస్థితికై ఆర్థిక సాయం అభ్యర్థించారు. దీనినిఆసరాగా తీసుకున్న గుర్తు తెలియని వ్యక్తులు బాధితుడు నుండి నాలుగు రోజులు సమ యంలో విడతల వారీగా దాదాపు ఒక లక్ష 80 వేల రూపాయలు సొమ్ము కాజేసి ప్రస్తుతానికి కూడా ఆర్థిక సాయం చేస్తానంటూ చెబుతున్నారని, మోస పోయారని తెలుసుకున్న బాధితుడు కదిరిలోని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశానని బాధితుడు బయప్ప తెలిపారు.

# ద్విచక్ర వాహనాల అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్..

**- 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.**
**- పెనుగొండ డీఎస్పి నరసింగయ్య, పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం.**





**మడకశిర, మేజర్ న్యూస్** ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులో 6 మంది అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి నుండి 18 మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నట్లు పెనుగొండ డిఎస్పి నరసింగప్ప, పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక పట్టణంలోని పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఆరు మంది దొంగల ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 18 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పెనుగొండ డిఎస్పి నర్సింగయ్య, పట్టణ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు., ఈ ద్విచక్ర వాహనాల విలువ దాదాపు 8 లక్షల 70 వేల రూపాయలు ఉండవచ్చునన్నారు.ద్విచక్ర వాహనాల యజమానులు ఇంటి బయట నిలపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిపిఎస్ విధానాన్ని మోటార్ సైకిళ్లకు యజమానులు ఫిట్టింగ్ చేయించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనా లే కాకుండా ఇతరాత్రా దొంగల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు, అనుమానం వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు ప్రజలకు సూచించారు., ఈ దొంగతనాలకు పాల్పడ్డ ఆరుగురు మడకశిర నియోజకవర్గానికి చెందిన వారన్నారు.అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో చాకచక్యంగా వీళ్లను ట్రేస్ చేసి మంగళవారం అరెస్టు చేశారన్నారు. వచ్చిన వారంలోనే ఇలాంటి అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసిన సీఐ సుబ్రహ్మణ్యం ను, హెడ్ కానిస్టేబుల్ రామిరెడ్డి, కానిస్టేబుల్ నాగేంద్ర, సిబ్బందిని డిఎస్పి నర్సింగయ్య అభినందించారు. వీరి రివార్డుకు జిల్లా ఎస్పీకి సిఫార్సు చేశామని డిఎస్పీ నరసింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలి..

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.**సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టుపై గుంతకల్లు ఆర్డీఓ, గుత్తి తహసీల్దార్, తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు భూముల గుర్తింపు సర్వే చేపట్టాలన్నారు.

# జాయింట్ కలెక్టర్‌ను కలిసిన మార్కెట్ యార్డ్ చైర్మన్

**-కొత్తచెరువు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి**



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ (జేసీ)గా బాధ్యతలు స్వీకరించిన మౌర్య భరద్వాజ ని పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తచెరువు మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పరిధిలోని రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి జేసీ దృష్టికి తీసుకువచ్చారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ ఉంచుకునేందుకు వీలుగా కోల్డ్ స్టోరేజ్ (శీతల గిడ్డంగులు) మరియు గోదాముల నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేయాలని ఆయన జాయింట్ కలెక్టర్‌ను కోరారు. ?అంతేకాకుండా, ప్రభుత్వం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (%ఖీూం%) కు అందే పలు సబ్సిడీలు సక్రమంగా, వేగంగా అందేలా కృషి చేయాలని కూడా పూల శివప్రసాద్ జేసీ మౌర్య భరద్వాజ ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పుట్టపర్తి టౌన్ కన్వీనర్ సుబ్బరాము, జనరల్ సెక్రెటరీ కరుణాకర్ మరియు ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# ప్లాట్లను క్రమబద్ధీకరించుకోండి

## మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ పరిధిలోని ఈ ఏడాది జూన్ 30లోపల వేసిన అనధికారిక లేఅవుట్లు వేసిన వారు లేఅవుట్లలోని ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులు ఈ నెల 23 వరకు గడువు వున్నట్లు మునిసిపల్ కమిషనర్ మల్లిఖార్జున పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయములోని కమిషనర్ ఛాంబర్ లో ఆయనతో పాటు మునిసిపల్ ఏసిపి యం చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ అనధికారిక లేఅవుట్లు వేసిన వారు లేఅవుట్లలోని ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా సూచిస్తున్నామన్నారు. అలా చేయని యెడల సదరు అనధికారిక క్రయవిక్రయాలను నిలుపుదల చేయబడునని మరియు సదరు లేఅవుట్లలో ఎటువంటి మౌళిక వసతులు కల్పించబడదని భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడదని మునిసిపల్ ఉన్నతాధికారుల సూచనల ప్రకారం తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. తమ కార్యాలయంలో ఇప్పటికి 56మంది ప్లాట్ల యాజమానులు క్రమబద్ధీకరణకు ముందుకు వచ్చి అప్లికేషన్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. మునిసిపల్ పరిధిలోని ప్లాట్ల యాజమానులు సత్వరం క్రమబద్ధీకరణ చేసుకోవాలనీ కమిషనర్ మల్లికార్జున కోరారు.

# లైవ్ పెయింటింగ్ పోటీలో విద్యార్థుల ప్రతిభ



**అనంతపురం, మేజర్ న్యూస్**,అనంతపురం, హౌసింగ్ బోర్డు కాలనీ లో ఉన్న ఆదర్శ ఫైన్ ఆర్ట్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించినా నేషనల్ ఆర్ట్ ఛాలెంజ్ ఒ11 పోటీలో ట్రేలిస్, గ్లోబల్ ఎరా స్కూల్ విద్యార్థులు ఉల్లాసంగా పాల్గొన్నారు మొదటి బహుమతి ధనుష్ రెడ్డి, రెండొవ బహుమతి జ్యోషిక మరియు మూడో స్థానం జోగేష్, డాకించుకున్నారు ఈ పోటీలో తల్లిదండ్రులు, ఆదర్శ స్కూల్ అఫ్ ఫైన్ ఆర్ట్స్ సభ్యులు వినోద్, అజయ్, కరిష్మా, శ్రీనివాసులు, హేమ, జ్యోతి పాల్గొనారు,

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# పండ్ల తోటల సాగు రైతులకు అవగాహన కార్యక్రమం



**శింగనమల,మేజర్ న్యూస్ :**శింగనమల మండల పరిధిలో కల్లుమడి ఎస్సీ,ఎస్టీ రైతులకు,నిదనవాడ గ్రామ రైతు సేవా కేంద్రాల పరిధిలో గల ఉద్యాన రైతులకు ఉద్యాన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఉద్యానశాఖ అధికారిణి శైలజ తెలియజేశారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత డాక్టర్ త్రికల మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి,చీనీ తోటలను క్షేత్రస్థాయిలో వారు పరిశీలించారు. చీని,మామిడి తోటలు సాగు చేసే రైతులు భూసార పరీక్షల ఆధారంగా సాగు చేయాలని సూచించారు. నేల స్వభావాన్ని బట్టి, ఎరువులు కావలసిన మోతాదులో వాడుకోవాలని సూచించారు. సాల్ట్ ఎఫెక్టెడ్ అధికంగా ఉప్పునీరు ఉన్న మామిడి తోటను గమనించి అలాంటి పంటలకు జిప్సం, మొక్కలకి నీరుపారే చోట వేయాలని తెలిపారు.10 ఎండ్ల పంటకు ఒక కేజీ నత్రజని, సూపర్, పొటాష్ ఎరువులు వేసుకోవాలని తెలిపారు.వీటితో పాటు ఆర్గానిక్ ఫర్టిలైజర్స్ ,బయో ఫెర్టిలైజర్స్ ,జీవన ఎరువులు,ట్రైకోడెర్మా విరిడి ఫాస్ఫరస్ ,సాల్బు లైజింగ్ బ్యాక్టీరియా వాటి యొక్క ఉపయోగాలను గురించి రైతులకు వివరించారు.మామిడిలో పంట సాగులో చేపట్టవలసిన యాజమాన్యాలు తెగుల నివారణ చీడా పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు.

ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న ఉద్యాన పథకాల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన అధికారి రమేష్, వ్యవసాయ అధికారిణి నారాయణమ్మ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# కేతిరెడ్డి.. ప్రజలపై ప్రతీకారం తీర్చుకోవడానికా 3.0

**- నీ పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే నీకు ఎలా ఓటేస్తారు**
**- 2.0 తోనే నీ రాజకీయ జీవితం సమాప్తం**
**- కేతిరెడ్డి పై విరుచుకుపడ్డ బిజెపి నాయకులు**
**- నా భూమిని దౌర్జన్యంగా కేతిరెడ్డి దోచుకున్నారు బాధితులు బీరే సోమశేఖర్**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: నీ బెదిరింపులు దౌర్జన్యాలు అక్రమాలకు చెక్ పెట్టాలనే ప్రజలు గత ఎన్నికలలో గుణపాఠం చెప్పారు.. ఇప్పుడు 3.0 అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నావ్.... మిమ్ములను 2.0 కే పరిమితం చేసి మీకు రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోకపోవడం మీ అజ్ఞానానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి పై బిజెపి నాయకులు విరుచుకుపడ్డారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి పట్టణ మండల అధ్యక్షులు జింకా చంద్ర, గొట్లూరు చంద్ర, సాకే ఓబులేసు, రామ్మోహన్, ముత్యాల్ గౌడ్, అంగజాల రాజు, న్యాయవాది చంద్రమౌళి, భక్తవత్సల నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ 3.0 అంటూ తనను ఓడించిన ప్రజలపై అధికారం తీర్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారని అయితే మీ అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు , దోపిడీలను చూసిన ప్రజలు మిమ్ములను 2.0 కే పరిమితం చేసి రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎన్ని అక్రమాలకు పాల్పడలేదు... కనిపించిన ఖాళీ స్థలాలన్నీ నొక్కేసావు. ఆర్థికంగా అట్టడుగున ఉన్న నీవు ప్రజల సొమ్మును దోచేసి దాదాపు 5వేల కోట్లకు పడగలెత్తావ్... నీలాంటి అవినీతిపరున్ని మళ్లీ రానిస్తే ధర్మవరం అతలాకుతలమే నన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో అందులోనూ మీకు భవిష్యత్తు లేదని విషయాన్ని నిర్ధారించుకున్న మీ పార్టీ వారే ధర్మవరం వైసీపీ టికెట్ కోసం ఇప్పటికే పావులు కదుపుతున్నారు విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తన పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే కేతిరెడ్డి కి మాట్లాడే హక్కు లేదన్నారు. గత ఐదేళ్లలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి చూస్తే అంతా అవినీతి, అక్రమాలు, భూ దందాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులేనన్నది అందరికీ తెలిసిందే అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ అవినీతికి తావు లేకుండా ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగితనం తగ్గించడం కోసం పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను సైతం తీసుకొచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత సత్యకుమారిదేనన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రికి అండగా నిలవాల్సింది పోయి విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు విధానానికి నిదర్శనమన్నారు.

**నా భూమిని దౌర్జన్యంగా లాక్కొని అక్రమ కేసులు బనాయించారు... బాధితుడు బీరే సోమశేఖర్**

బత్తలపల్లి లోని తనకు చెందిన రూ. 20 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని కేతిరెడ్డి, ఆయన అనుచరులు దౌర్జన్యంగా లాక్కున్నారని బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేతిరెడ్డికి ఆయన అనుచరులకు నా గోడు,మా కుటుంబసభ్యుల గోడు తగిలే గత ఎన్నికలలో ఘోరమైన ఓటమిని చవిసూరన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే గుణపాఠం తప్పదని ఆయన జ్యోస్యం చెప్పారు. కేతిరెడ్డి నా భూమి కాజేయలేదని చెబితే బహిరంగ చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు. ఆఖరుకు స్మశాన స్థలాన్ని దోచుకున్న నిన్ను ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

# వ్యవసాయం కార్పొరేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం క్రిష్ణమూర్తి పిలుపు**



**కూడేరు మేజర్ న్యూస్:-** రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చే ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం సంఘటితంగా పోరాడాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. మంగళ వారం కూడేరు మండల కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభను ఆ సంఘం ఈరప్ప అధ్యక్షత నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసగించిందని విమర్శించారు. ప్రభుత్వాల విధానాలు ఫలితంగానే రైతుల వ్యవసాయం నష్టాల్లో ఉందని, ఫలితంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల వ్యవసాయంగా మార్చడం దుర్మార్గమని విమర్శించారు. రైతాంగం కోరుతున్న విధంగా మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అప్పుల్లో ఉన్న రైతుల రుణాలు మాఫీ చేయాలని కోరారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం సోలార్ కు భూసేకరణ చేయాలని బలవంతపు భూ సేకరణ ఆపాలని ప్రస్తుతం ఉన్న లీజు విధానం కార్పొరేటర్ అనుకూలంగా ఉన్నది రైతులకు నష్టదాయకమైనది కావున మార్పు చేసి రైతులకు అనుకూలంగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు విదేశాల నుండి దిగుమతి చేసుకునే పత్తిపై 11% దిగుమతి సుంకాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తూ జీ.వో ఇచ్చింది. అమెరికాలో వ్యవసాయ సబ్సిడీలు ఎక్కువ పత్తి తక్కువ ధరకు వస్తుంది. మనదేశంలో కంపెనీలు అన్నీ ఏడాదికి అవసరమైన పత్తిని దిగుమతి చేసుకొని నిల్వ పెట్టుకుంటాయి. మరొక మూడు మాసాలలో మన దేశంలో పత్తి వస్తుంది అప్పటికి గోడౌన్లు నిండా పత్తి నింపుకున్న కంపెనీలు పత్తి కొనుగోలు చేయవు. పత్తి కొనేవారు లేక మన రైతాంగం అతి తక్కువ ధరలకు వ్యాపారులకు తమ పత్తిని అమ్ముకోవాల్సి వస్తుంది. సుంఖం తగ్గింపు వల్ల అమెరికన్ కంపెనీలకు మన పత్తి కంపెనీలకు లాభాల పంట పండుతుంది. మన రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అవుతాయి. మన దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యలు అత్యధిక భాగం పత్తి రైతులే. గత ఏడాదే మన పత్తి , మొక్కజొన్న రైతాంగం మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకొని నష్టపోయారు. ఈ దిగుమతులు వచ్చిపడితే ఈ ఏడాది మన పత్తి , మొక్కజొన్న,పాడి రైతులు మరింత నష్టపోతారు. ఆగస్టు 15వ తేదీన ప్రధానమంత్రి దేశ రైతాంగానికి అండగా నిలబడతామని వక్కాణించి చెప్పారు. ఆ ప్రసంగం జరిగిన మూడు రోజులకే పత్తి దిగుమతి సుంకాలు తగ్గింపు జీ.వో ఇవ్వడం మోసపూరితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కరీం మండల అధ్యక్షులు కార్యదర్శి రాధాకృష్ణ మల్లికార్జున రైతుసంఘం మండల నాయకులు ఈరప్ప వెంకటేష్ పెద్దన్న కాశీం పెద్దన్న హుస్సేన్ సాబ్ మల్లి కొండన్న వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి కి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం సమీపాన ఉన్నా మహాలక్ష్మి ఆశ్రమం నందు మంగళవారం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం ఇచ్చారు..ప్రత్యేక హెూమాలు, నిర్వహించినట్లు ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు.. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.. భక్తాదులకు అన్న సంతార్పణ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు..

## కరువుభత్యం ఉత్తర్వులు లను సవరించాలి..

**ఎస్ టి యు డిమాండ్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కరువు భత్యం ఉత్తర్వులు 60,61 లను సవరించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 2024 నుండి రావలసిన 21 నెలల డి.ఎ బకాయిలు ఉద్యోగ విరమణ చెందిన నాడే చెల్లిస్తామని ఉత్తర్వుల్లో తెలపడం దారుణమని తెలిపారు. వీరికి గతంలో మాదిరిగా వెంటనే నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## చందనా బ్రదర్స్ అధినేతకు ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి నిమ్మల



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో నూతనంగా నిర్మి స్తున్న చౌడేశ్వరి దేవి ఆలయం ఆవరణలో చందన బ్రదర్స్ అధినేత చందన మోహన్ రావు శివైక్యం చెందిన విషయం తెలుసు కున్న మాజీ మంత్రివర్యులు నిమ్మల కృష్ణప్ప ఆధ్వర్యంలో దేవాంగ కుల బాంధవులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని చంద్రమోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ దేవాంగ కులంలో పుట్టి నేతన్నల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మరొకవైపు సిఎంఆర్. చందన బ్రదర్స్ షాపింగ్ మాల్స్ రాష్ట్ర వ్యాప్తంగా స్థాపించి ఎంతోమందికి ఉపాధి కల్పించిన ఇలాంటి మహానుభావులు లేరు అన్న విషయం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఇలాంటివారు మళ్లీ జన్మించాలని బ్రతికి ఉన్నంతకాలం ఆలయాలకు విద్యాసంస్థలకు ఎనలేని సేవ చేస్తూ తనకు తోచిన విధంగా విరాళాలు అందజేసిన వ్యక్తి మన చందన మోహన్ రావు అని వారి సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మాజీ సర్పంచ్ నిమ్మల చంద్రశేఖర్, గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి, దేవాంగ పెద్దలు చిట్టా కిష్టప్ప, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ ఈశ్వరప్ప, చౌడేశ్వరి కాలనీ దేవాంగ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వైసిపి నాయకుడు మృతి.

**- భౌతికాయానికి నివాళులర్పించిన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయ కర్త ఈరలక్కప్ప.**



**గుడిబండ, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని మోరుబాగల్ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు గిరియప్ప కుమారుడు మెకానిక్ తిమ్మరాజు గత కొద్దిరోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధ పడుతూ బెంగళూరు విక్టోరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మోరుబాగల్ గ్రామానికి చేరుకొని తిమ్మరాజు భౌతికాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ఆయన తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మీకు అండదండలుగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు ఆయన మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పేస్వామి, పంచాయతీ అధ్యక్షులు రామకృష్ణ హెగ్డే, వార్డు మెంబెర్ గోవిందప్ప, ఎమ్ ఎచ్ బాబు, మంజునాథ్, సోమశేఖర్, దుర్గేష్ తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ అనుమతి లేని ఉత్తర్వులు చెల్లవు

**నగర మేయర్ వసీం సలీం**




అనంతపురం, మేజర్ న్యూస్,నగర పాలకవర్గం అనుమతి లేకుండా కమిషనర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులు చెల్లవు అని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం ప్రకటించారు. నగరపాలక లీగల్ అడ్వైటైజర్ ను నియమిస్తూ ఆయనకు నెలకు 50 వేల రూపాయలు ఇవ్వాలని కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రంలోని ఏ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా మున్సిపల్ స్టాండింగ్ లాయర్ కు 50,000 రూపాయలు ఇస్తున్నట్లు జీవో ఎక్కడా లేదని అందుకు విరుద్ధంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇచ్చినటువంటి ఉత్తర్వులు చెల్లవు అని మేయర్ తెలిపారు. నగర పాలకవర్గం ఆమోదంతో నియమించినటువంటి స్టాండింగ్ కౌన్సిల్ కే నెలకు 15000 రూపాయలు చెల్లిస్తున్నామన్నారు. నగరపాలక కు సంబంధించి కేసులు కోర్టులో పెండింగ్లో ఎక్కువగా ఉంటే కనీసం స్టాండింగ్ కమిటీతో ఆమోదం పొంది ఆ తర్వాత నగరపాలక కౌన్సిల్ తో ఆమోదం పొందితే మాకు ఏ విధమైన అభ్యంతరము ఉండదన్నారు. పాలక వర్గం ఉన్నా కూడా పాలక వర్గం అధికారాలను కమిషనర్ ఉపయోగించుకోవాలనుకోవడం సరైన చర్య కాదన్నారు. నిజంగా అవసరం ఉంటే మా దృష్టికి తీసుకొని వచ్చి ఉంటే ఆమోదించేవారమని అలా కాకుండా తనంతకుతాను నిర్ణయం తీసుకోవడం తగదన్నారు. ఒకవేళ అత్యవసరం అనుకుంటే ప్రభుత్వం నుంచి ఏదైనా ఉత్తర్వులు వచ్చినా పాలకవర్గం దృష్టికి తీసుకొని రావాలని అలా కాకుండా ఆయనే నియామక ఉత్తర్వులు ఇవ్వడం, ఆర్థికపరమైన అంశాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవడం తగదని హితవు పలికారు. కమిషనర్ నియమించినటువంటి లీగల్ అడ్వైజరీ నియామకము ఎట్టి పరిస్థితిలో చెల్లదు అన్నారు.

# క్లోమానికి చిన్నపేగు కలిపి కుట్టి.. ప్రాణదానం

- వంశపారంపర్యంగా క్లోమంలో రాళ్లతో దీర్ఘకాలంగా నొప్పి
- ఎండోస్కోపీ చికిత్సలు చేసినా కలగని ఊరట
- 17 ఏళ్ల యువతికి కిమ్స్ సవీరాలో ఫ్రేస్ ప్రొసీజర్ శస్త్రచికిత్స
- అనంతపురంలో ఈతరహా శస్త్రచికిత్స ఇదే తొలిసారి






**అనంతపురం, మేజర్ న్యూస్,** ఇంటర్ చదువుతున్న 17 ఏళ్ల యువతికి చిన్నతనం నుంచి పదేపదే కడుపునొప్పి వస్తుండేది. ఆమెను హైదరాబాద్‌లోని పెద్ద ఆస్పత్రిలో చూపించగా చాలా అరుదైన వంశపారంపర్య పాంక్రియాటైటిస్ అనే సమస్య ఉందని తేలింది. అంటే ఆమె క్లోమం (పాంక్రియాస్)లో రాళ్లు ఏర్పడ్డాయి. దానికి పలుమార్లు ఎండోస్కోపీ చికిత్సలు చేసినా, తాత్కాలికంగా ఒక నెల రోజులు ఊరట లభించి మళ్లీ నొప్పి మొదలయ్యేది. మందులు వాడినా ఉపయోగం లేకపోవడంతో ఆ యువతిని అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ ఆ యువతిని పరీక్షించి, సంక్లిష్టమైన ఫ్రేస్ ప్రొసీజర్ అనే శస్త్రచికిత్స చేసిన కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ ఎన్. మహ్మద్ షాహిద్ ఇందుకు సంబంధించిన వివరాలను తెలిపారు.

"అక్షయ అనే ఆ యువతికి పదేపదే కడుపునొప్పి వస్తుండడం, స్టెంట్ వేసినా ఒక నెలరోజులు ఆగి తర్వాత మళ్లీ నొప్పి రావడంతో అప్పుడు కిమ్స్ సవీరాకు తీసుకొచ్చారు. ఇక్కడ ఆమెను సమగ్రంగా పరీక్షిస్తే ఆమె క్లోమంలోని తల, శరీరం, తోక.. మూడు భాగాల్లోనూ రాళ్లు ఏర్పడుతున్నాయని తెలిసింది. దాంతో ఆమెకు శస్త్రచికిత్స చేయడం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించాం. ఇందుకోసం ఆమెకు అత్యంత సంక్లిష్టమైన, అత్యాధునికమైన ఫ్రేస్ లేటరల్ పాంక్రియాటికో జెజునోస్టమీ (ఎల్‌జేపీ) అనే శస్త్రచికిత్స చేశాం. ఇందులో భాగంగా ముందుగా ఆమె క్లోమాన్ని కత్తిరించి, అందులో ఉన్న మొత్తం రాళ్లను తీసేశాం. తర్వాత ఆమె చిన్నపేగులో కొంత భాగాన్ని తీసుకుని, దాన్ని క్లోమంతో కలిపి కుట్టాం. దానివల్ల ఇక మీదట రాళ్లు ఏర్పడినా, అవి ఆ చిన్నపేగు భాగంలోకి వెళ్లిపోతాయి తప్ప క్లోమంలోకి వెళ్లవు. క్లోమరసం పేగుల్లోకి వెళ్లేందుకు ఒక డక్ట్ ఉంటుంది. అందులోకి పెద్ద పరిమాణంలో రాళ్లు చేరితే క్లోమరసం పేగుల్లోకి వెళ్లదు. ఫలితంగా తిన్న ఆహారం జీర్ణం కాదు.

క్లోమంలో రాళ్లు ఏర్పడడం అనేది వంశపారంపర్యంగా తలెత్తే సమస్య. ఇది ఎక్కువగా చిన్నపిల్లల్లోనే కనిపిస్తుంది. దాంతోపాటు దక్షిణ భారతదేశంలో ఎక్కువగా ఉంటుంది. కేరళలో దీని సంభావ్యత బాగా ఎక్కువ. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతంలోనూ కనపడుతుంది. ఇందులో దీర్ఘకాలం పాటు నొప్పి ఎక్కువగా ఉందంటే అప్పుడు తప్పక శస్త్రచికిత్స చేయించుకోవాల్సి ఉంటుంది. జన్యులోపాల వల్ల ఈ సమస్య వస్తుంది. అంతర్జాతీయంగా చూస్తే ప్రతి 3 లక్షల మందిలో ఒకరికే వస్తుంది. ఈ సమస్య ఉన్నవారిలో నాలుగోవంతు మందికి మధుమేహం కూడా వస్తుంది. పిల్లలకు కడుపునొప్పి తగ్గకుండా వస్తుంటే తప్పనిసరిగా వైద్యులకు చూపించాలి. అల్ట్రాసౌండ్ స్కానింగ్ లాంటి పరీక్షలతో దీన్ని గుర్తించగలం. పదేళ్లలోపే పిల్లలను చూపిస్తే తర్వాతి కాలంలో ముప్పు తక్కువ ఉంటుంది. ఒకసారి ఫ్రేజ్ ప్రొసీజర్ చేయిస్తే, ఇక జీవితకాలంలో వాళ్లకు ఈ సమస్య మళ్లీ రాదు" అని డాక్టర్ మహ్మద్ షాహిద్ వివరించారు.

### బ్రాహ్మణ పల్లి 93 సర్వే నెంబర్ అక్రమంగా

# వేసిన కొట్టాలు తొలగించుకోండి

**అమాయక ప్రజలకు విజ్ఞప్తి. చేసిన భూమి యజమానులు**



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం బ్రాహ్మణపల్లి 93 సర్వేనెంబర్ భూమి యజమానులు మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 93 సర్వే నంబర్లు అక్రమంగా కొట్టాలు వేసుకున్న అమాయక ప్రజలకు వెంటనే తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈభూములు సోత్రియ భూములు 1918వ సంవత్సరం నుంచి మూడు నాలుగు దపాలుగా క్రయ విక్రయాలు జరిగిన లింక్ డాక్యుమెంట్ల ద్వారా 1943 వ సంవత్సరం మా తండ్రి అయిన నూతేటి హనుమంతప్ప, మా పెదనాన్న గార్లు అయిన నూతేటి చిన్న వెంకటరమణప్ప, చిన్న రామప్ప మరియు మా మామగారైన నరసింహారెడ్డి కలిసి 1784 ఎకరాలు కొన్నారు. డబ్బులు పుట్టని కాలంలో మా పెద్దలు రాత్రింబవలు కాయ కష్టం చేసి 40 కేజీల వేరుశెనక్కాయలు సంచి తొమ్మిది రూపాయలు ఉన్న కాలంలో కొంత సొమ్ము కూడగట్టి మరియు ప్యాపిలి పొలంలో మాకు ఉన్న 70 ఎకరాలను భూమి అమ్మి మరికొంత సొమ్ము అదేవిధంగా మా మామగారు నరసింహారెడ్డి కాజీపురం కొట్టాల గ్రామం నందు ఉన్న 50 ఎకరాల భూమిని అమ్మి మొత్తం కలిపి దాదాపు 25000 వేలు పోగు చేసి సోత్రీయ భూములు 1784 ఎకరాలు కొన్నారు. ఈ సోత్రియ భూములకు చెక్ బందీలుగా రాచనపల్లి, కూడేరు, కమ్మూరు, తలుపూరు, పొట్టి చెరువు, గోటుకూరు గ్రామాలు హద్దులుగా ఉండేది. ఇందులో గవర్నమెంట్ భూమి ఒక ఎకరా కూడా లేదు బ్రాహ్మణపల్లి గ్రామానికి కూడా ప్రభుత్వానికి గ్రామకంఠం కింద కొంత భూమిని మా నాన్నగారు ఇచ్చారు. బళ్లారి అనంతపురం రోడ్డుకు కూడా మా భూములు దాటే అంతవరకు ఇచ్చినది కూడా మేమే గ్రామానికి కానీ రోడ్డుకు కానీ ఇచ్చిన భూమికి ప్రభుత్వం నుంచి ఎటువంటి నష్టపరిహారం కూడా రాలేదు.

ఈ విషయాలన్నింటినీ జిల్లాలో ఉండేటువంటి నాయకులు పెద్దలు తెలుసుకోవాలని తెలియజేసారు

మేము కబ్జాదారులు కాదు ఈ సోత్రియ భూమికి నీరు అవసరమై 1918 సంవత్సరం పూర్వము సోత్రందారులు 93వ సర్వేనెంబర్ నందు చెరువు మాదిరిగా నిర్మించుకున్నారు ప్రైవేట్ భూములలో చెరువులు నిర్మించుకోకూడదు అన్నది ఎక్కడైనా చట్టంలో ఉందా. రాష్ట్రంలో ప్రైవేట్ చెరువులు ఎక్కడ లేవా ఉదాహరణకు కదమలకుంట రెండు గ్రామాల మధ్య 20 ఎకరాల ప్రైవేట్ చెరువు ఉంది అలాగే రాగులపాడు గ్రామం నందు ఉన్న పాపిరెడ్డి చెరువు కూడా ప్రైవేట్ ల్యాండ్ ఈ రకంగా ప్రతి గ్రామంలో కూడా ప్రైవేట్ చెరువులు ఉంటాయి మరి నీళ్లు ఉన్నంత మాత్రాన గవర్నమెంట్ చెరువులు అని అంటారా.

చట్టసభల్లో చట్టాలు చేసే వారు కూడా చెరువులను గవర్నమెంట్ చెరువులని ప్రభుత్వానికి లెటర్లు పెడితే... మీ మీద నమ్మకంతో నిజమేనేమో అని అమాయక ప్రజలు కొంతమంది నాయకులను నమ్మి మా భూమి చెరువు అని కొట్టాలు వేయించడం జరుగుతున్నది.

అమాయక ప్రజలను ప్రోత్సహించి దాదాపు ఒక్కొక్కరితో 20 వేల రూపాయలను వసూళ్లు చేసి ఇల్లు స్థలాలు ఇస్తామని మోసం చేశారు వారందరూ కూడా ఈరోజు మా బ్రాహ్మణపల్లి లోని మా భూముల్లోకి వెళ్లారు

మరి ఇలాంటి వారంతా ఒక్కొక్కరు పదివేల రూపాయలు చొప్పున అక్కడ ఉన్న నాయకులకు చెల్లించి కొట్టాలు వేయడం జరిగింది కేవలం నిత్యం ప్రజలను మోసం చేసే విధంగా అమాయకులను తప్పుడు మాటలతో ప్రోత్సహించి లక్షల రూపాయలు డబ్బులను వసూలు చేస్తున్నారు. మీరు ఇచ్చిన డబ్బులను మీరు వెనక్కి అడిగితే మీకు మరిన్ని మాయ మాటలు చెప్పి మోసగిస్తారు జాగ్రత్త..అని తెలిపారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు

93 సర్వేనెంబర్ బ్రాహ్మణపల్లి భూములు ప్రైవేటు పట్టాల భూములు ఇది ప్రభుత్వ భూమి కాదు మీరు కొట్టాలు వేయడం అక్రమం మంగళవారం వరకు మీకు టైం ఇస్తున్నాం మీరు బయటకు వెళ్లి పోవాలి లేకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో,పోలీస్ అధికారులు తెలియజేశారు. ఇది గమనించి మా భూమిలో కొట్టాలు వేసి ఆక్రమించిన వారందరూ తొలగించుకోవాలని భూమి యజమానులు విజ్ఞప్తి చేశారు.

## ఆకులేడు సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని ఆకులేడు గ్రామ సర్పంచు మల్లెల రామంజనేయులు కుటుంబాన్ని వైసీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి పరామర్శించారు. సర్పంచ్ మాతృమూర్తి మల్లెల అంజినమ్మ (80) అకస్మికంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న వైసీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి ఆకులేడు గ్రామానికి వెళ్ళి అంజనమ్మ మృత దేహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అర్హుల పింఛన్లు తొలగించడం దారుణం

**జిల్లా అధ్యక్షులు వసంత కుమార్**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో చాలా మంది వికలత్వం లేకున్నా వికలాంగుల పింఛన్లు తీసుకుంటున్న మాట వాస్తవమేనని దీనికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి రాజకీయ నాయకుల పోద్బలం రెండవది డాక్టర్ల చేతివాటంతో ఈ అక్రమాలు జరిగాయి. ఇవి అన్ని రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్న సమయంలో జరిగాయి. కానీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమంగా పింఛన్లు తీసుకుంటున్న వారిని తొలగించాలనే ఆలోచన మంచిదేనని కానీ అక్రమంగా పింఛన్లు తీసుకుంటున్న వారికి కాకుండా నిజమైన వికలాంగులకు నోటీసులు ఇచ్చారని, ఇది చాలా బాధాకరమని వారు తెలిపారు. త్వరలో జరగనున్న సదరం సర్టిఫికెట్స్ అప్పీలు చేసుకున్న దివ్యాంగులందరికీ పారదర్శకంగా తనిఖీలు చేయాలి లేనిపక్షంలో అన్ని సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి మరోసారి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్, కళ్యాణదుర్గం టౌన్ రూరల్ అధ్యక్షులు ఉద్దీప్ సింహ, మల్లాపురం దొణస్వామి, ఈశ్వర్ పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి..

**ఆర్డీఓను కలిసిన 19వ వార్డు ప్రజలు**

**50సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం...**

**మా భూములకు అడ్డు రావద్దండి - 19వ వార్డు ప్రజలు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని 19 వ వార్డులో సర్వేనెంబర్ 337/2ఎ/ 1ఎ గ్రామ కంఠంలో ఉన్న భూముల్లో 50సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాము. మాకు న్యాయం చేయాలంటూ ఆర్డిఓ కి 19 వ వార్డు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వార్డులోని సర్వే నంబర్ 372/2ఎ/1ఎ గ్రామకంఠంలో వున్నది సర్వే నంబర్లో వేలాది కుటుంబాలు గత 50 సంవత్సరాలుగా కాపురం ఉంటున్నారు. తమ తమ స్తోమతలను బట్టి ఇల్లు నిర్మించుకొని ఉన్నారు. గతంలో కొన్ని ఇల్లులు స్థలాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ఇంకా మిగిలిన వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వెళితే కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం రిజిస్ట్రేషన్ చెయ్యకూడదని అడ్డుపడుతున్నారు. 372/2ఎ/1ఎ లో ఎలాంటి అన్యాకాంతం గాని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని జరగడం లేదు. వాళ్ళింట్లో వాళ్లకు ఆరోగ్యం బాగాలేకను లేక వాళ్ళ ఇంట్లో కూతురో కొడుకు పెళ్లికి అప్పు చేయడం వల్ల వాళ్లకు ఉన్న స్థలము గాని ఇల్లు గాని అమ్ముకుంటున్నారు తప్ప అన్యాకాంతం గాని రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని చేయడం లేదు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఆర్ టి ఐ కోరుతూ అధికారుల విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారు. అలాగే వాట్సాప్ లో గ్రూపుల్లో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. కావున దీనిపై ఆర్డీఓకి తహసీల్దార్ కి 19వ వార్డు ప్రజలు అర్జీ ఇవ్వడం జరిగింది. దీనిపై తగు న్యాయం చేయమని రెవెన్యూ డివిజనల్ అధికారికి వినత పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో వారు పేర్కొన్నారు.



## ప్రజలకు మౌలిక, కనీస సౌకర్యాలు కల్పించిన.. గ్రామ సర్పంచ్ నాగరాజు



గుమ్మగట్ట మేజర్ న్యూస్: ప్రజలకు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాయదుర్గం ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పేద ప్రజల మౌలిక, కనీస అవసరాలతో పాటు అభివృద్ధి సంక్షేమ పథంలో చేస్తున్న చొరవతో అనంతపురం జిల్లా గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామ సర్పంచ్ నాగరాజు, బోయల దొడ్డి కొత్తగా ఏడు కరెంటు స్తంభాలు దీంతోపాటు, ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేశారు. అలాగే పంచాయతీ కార్యదర్శి లింగరాజు పరిశీలించడం జరిగింది. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇసుక దందా, ఐదు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్ కు తరలింపు

పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మంగళవారం దర్జాగా ఎటువంటి పర్మిషన్ లేకపోయినా అక్రమ ఇసుక తరలిస్తుండగా స్థానికుల సమాచారం మేరకు పరిగి పోలీసులు అక్కడికి చేరుకొని ఐదు ట్రాక్టర్లు పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అక్రమంగా తరలించినట్లయితే వారిపై చట్టపరంగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.

## శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన నాయి బ్రాహ్మణ సోదరులు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని పురాతనమైన శ్రీకమల మల్లేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విష్ణు యొక్క మరో రూపం అయినటువంటి శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## ఏడవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : సిపిఐ పార్టీ మైనార్టీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలోని అనేకమైనటువంటి సమస్యల మీద ఏడవ రోజు రిలే నిరాహార దీక్షలు కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి మద్దతూగా మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మేధావి వర్గం పకిరప్ప న్యాయవాదుల సంఘం నాయకులు తలారి సురేష్, నరసింహారావు మద్దతు తెలిపి ప్రసంగించడం జరిగింది. కసాపురం రైల్వే లైన్ వీధిగా నిర్మాణం చేపట్టాలని అలాగే ధర్మవరం గేటు రైల్వే నిర్మాణం చేపట్టాలని, అలాగే బళ్లారి గేటు దగ్గర లేవో వారి గురించి నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని, ఆలూరు ఉరవకొండ పుట్టినరోజు చేపట్టాలన్నారు. వృత్తి కళాశాల నిర్మాణం చేపట్టి కళాశాలలో తరగతులు ప్రారంభించాలని ఈ సమస్యల మీద పార్టీ చేపట్టినటువంటి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించలేని పక్షంలో న్యాయవాదులు కూడా ముందుండి ఈ సమస్యను పరిష్కరించేంతవరకు ఉద్యమంలో పాల్పంచుకుంటామని చెప్పేసి తెలియజేశారు. గుంతకల్ పట్టణ వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు ఉంది ఖాలీల్, సీనియర్ నాయకులు నూర్ నిజామీన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ సుమో భాష, వైయస్సార్ యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్ బషీద్, ఎమ్ఎమ్ రెహమాన్ మరియు జాఖత్ కమీటి హమీద్ సాబ్, నసీర్, అక్తర్ భాష ప్రసంగించడం జరిగింది. 7వ రోజు సామూహిక దీక్షలో పాల్గొన్న మైనారిటీ నాయకులు సిపిఐ మైనార్టీ నాయకులు ఎస్ఎండి గౌస్, ఉమర్ భాషా, బాబా ఫక్రుద్దీన్, డైమండ్ నూర్ దావ్లా, అబ్దుల్ నబి, ఫారుక్ భాష, ధూళి ఆరిఫ్ ముస్తఫా, ఆశీఫ్, ఎన్ కొట్టాల భాష, కార్పెంటర్ సత్తార్, హుస్సేన్, షాషావలి, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల నిర్వహణ కోసం సజావుగా ఏర్పాట్లు చేపట్టాలి..

**రెవెన్యూ క్రీడలను సమిష్టికి కృషితో విజయవంతం చేయాలి..**

**అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు – 2025ను సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు – 2025పై సంబంధిత అధికారులతో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. క్రీడల కోసం వసతి సదుపాయాలు, భోజనం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఆర్డీటీ స్టేడియంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఏ జిల్లాల నుంచి ఎవరెవరు క్రీడాకారులు వస్తారు అనేది ముందుగానే తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీనియర్ ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, డయాస్ ఏర్పాట్లు, మినీ టు మినిట్, ప్రోటాకాల్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను విజయవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలను సమిష్టికి కృషితో విజయవంతం చేయాలన్నారు. రెవెన్యూ క్రీడలలో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం కుదిరినంతవరకు రాయలసీమ వంటలను పెట్టాలన్నారు. క్రీడల కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వచ్చిన వారికి తగిన సమాచారం ఇవ్వాలన్నారు. స్థానికంగా వసతి నుంచి క్రీడలు జరిగే ఆర్డీటీ స్టేడియానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ క్రీడలు విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చేవారికోసం భోజనం, వసతి సదుపాయాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు.



## బిటిపి కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**పనులను వేగవంతం చేయండి**

**అభివృద్ధితో అసత్యాలను తిప్పి కొడతాం ఎమ్మెల్యే సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : బీటీపీ కాలువ పనులను ఎమ్మెల్యే సురేంద్రబాబు మంగళవారం పరిశీలించారు. మండల పరిధిలోని బోరంపల్లి వద్ద బీటీపీ పనులను ఎమ్మెల్యే పరిశీలిస్తూ పనులను వేగంగా చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అభివృద్ధితో అసత్య ప్రసారాలను తిప్పుకొడతామన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి జీవనాడి అయిన బీటీపీ ప్రాజెక్ట్ పనులను వేగంగా చేయాలని కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఆలస్యం అవుతాయని తెలిసిన, కాలువ పనులను ఆపకుండా చేపడుతున్నామన్నారు. ఇప్పటికే కుందుర్పి బ్రాంచ్ కెనాల్, వెస్ట్ కోడి పల్లి సమీపంలో, బోరంపల్లి నుంచి దుద్దేకుంటవైపు మూడు చోట్ల పనులను శరవేగంగా చేస్తున్నామని ఆయన అన్నారు. కాలువ పనులను నాణ్యతగా చేయాలని ఇంజనీర్లకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం బోరంపల్లి గ్రామం వద్ద కాలువ పనులను ఎమ్మెల్యే సురేంద్రబాబు పరిశీలించారు.

## గడువు దాటినా కూలీల ఈ కేవైసీ పూర్తికాకుంటే ఎలా ?

**జిల్లా డ్వామా పీడీ సలీం భాష**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉపాధి హామీ కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరని ల, గడువు దాటినా కూలీల ఈ కేవైసీ పూర్తి కాకుంటే ఎలాగని జిల్లా డ్రామా పీ డీ సలీం భాష అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని చిన్న ముష్టూర్ లో ఉపాధి హామీ పథకం కూలీల జాబ్ కార్డుల ఆన్లైన్ కు సంబంధించి ఈ కేవైసీ నమోదు ప్రక్రియను మంగళవారం జిల్లా డ్రామా పీడీ సలీం భాష పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో సుజాత తో కలిసి పీ డీ సలీం భాష విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఈ కేవైసీ గడువు దాటిపోయిందని, మండలంలో 20,861మంది కూలీలు ఉండగా కేవలం 39.08 శాతం మాత్రమే ఈ కేవైసీ పూర్తి చేయడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు క్షేత్ర సహాయకుల వద్దకు వెళ్లి వారి చరవాణి ద్వారా ఈ కేవైసీ చేసుకోవాలని కోరారు. జిల్లాలో 5,87,000 మంది ఉపాధి కూలీలు ఉన్నారని, ఇప్పటిదాకా 3,38,000 మంది కూలీల ఈకేవైసీ పూర్తయినట్లు పీడీ సలీం భాష చెప్పారు. 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. గత ఏడాది 90 లక్షల పని దినాలు కల్పిస్తే 64.54 పనులు మాత్రమే వినియోగించుకున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలకు అడ్డుకట్టు వేసేందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూలీల ఈకేవైసీని తీసుకొచ్చిందని గుర్తు చేశారు మ్యాజిక్ డ్రైన్లు ఏర్పాటులో భాగంగా జిల్లాలో ఐదు మండలాలు కూడేరు, గుమ్మగట్టు, పామిడి, యాడికి, అనంత గ్రామీణ ఎంపికైనట్లు వివరించారు. డ్రోన్ల ఏర్పాటుకు రూ.65వేల నుంచి రూ.90వేల వరకు నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ రవి కుమార్ పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన డీలర్ల సంఘం అధ్యక్షులు రఫీ, ఉపాధ్యక్షులు మారుతి





కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల ప్రజలకు టిడిపి కుటుంబ సభ్యులకు మండల డీలర్లకు టిడిపి కంబదూరు మండల డీలర్ల సంఘం అధ్యక్షులు రఫీ, ఉపాధ్యక్షులు మారుతి నరక చతుర్దశి (దీపావళి) పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ అందరి జీవితాలో ఉన్న చీకటి తొలగి వెలుగు కాంతులు వెదజల్లాలని అన్నారు. దీపావళి పర్వదిన సందర్భంగా టపాకాయలను పేల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల డీలర్ల అధ్యక్షుడు మెకానిక్ రఫీ తెలిపారు.

## ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్న వైసిపి మహిళ నాయకురాలు చందన శివాజీ



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైయస్ఆర్సీపీ మహిళ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ కోడలు చందనా శివాజీ తన నివాసంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మహిళ నాయకురాలు చందన శివాజీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉండే ప్రజలందరికీ దేవి మాత ఆశీస్సులు ఉండాలని దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యార్థుల క్రీడ దుస్తులకు నగదు అందించిన టిడిపి నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ యు- 17 వాలీబాల్ పోటీల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య కార్యక్రమానంతరం స్థానిక పాఠశాల క్రీడాకారుల, క్రీడా దుస్తులను అందించడం కోసం విద్యార్థులకు పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో తమ వంతు సహాయంగా 7500 నగదు రూపాయలను అందించడం జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. విద్యార్థుల క్రీడా దుస్తుల కోసం ఆర్థిక సాయం చేసిన టిడిపి నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్యకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి మల్లారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఉపాధ్యాయ సిబ్బంది చైర్మన్ రుద్రయ్య పాల్గొని వారికి శాలువతో సత్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక మంత్రి కేశవ్ చొరవతో తమ వంతు సాయం ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

## ఉద్యోగుల డిఏ జిఓ 60, 61ను సవరించాలి

### ఏపిటిఎఫ్ డిమాండ్



కుందుర్పి, మేజర్ న్యూస్ : డీఏ విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారిన జీవో నెంబర్ 60 61లను వెంటనే సవరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఏపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య డిమాండ్ చేశారు. ఎంతో కాలంగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న నాలుగు డిఏలో ఒక డిఏ అమలుకు ప్రభుత్వం ప్రకటించినదని సంతోషం ఒక్కరోజులోనే ఆవిరి అయిపోయిందన్నారు. రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుక డిఏ ఉత్తరువు విడుదల చేసినా సంతోషం పూర్తికాకుండానే జీవో నెంబర్ 60, 61లతో బాధపడాల్సి వచ్చిందన్నారు. ఒక్కడిఏను ప్రకటించిన ప్రభుత్వం 60, 61 జీఓలతో డిఏ బకాయిలు రిటైర్మెంట్ తర్వాత ఇస్తామనడం ఉద్యోగస్తులను మోసగించడమే అన్నారు. ప్రభుత్వం అనేక పతకాలకు, సంక్షేమ పథకాల అమలుకు, ప్రైవేట్ సెక్టార్లో కంపెనీలకు రాయితీలు ఇవ్వడానికి నిధులు సమకూర్తుంది. కానీ ప్రభుత్వంలో సగ భాగమైన ప్రభుత్వ ఉద్యోగస్తులకు డిఏ ఇవ్వటానికి ఆర్థిక లోటు చూపటం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే జిఓ 60, 61 లను వెనక్కితీసుకొని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన డిఏ హరియర్సను ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో జమ చేసి, సిపిఎస్ ఉద్యోగులకు నగదు రూపంలో చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమబాట చేపట్టాల్సి ఉంటుందన్నారు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పితో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ దీపావళి వేడుకలను సోమ, మంగళవారం ఘనంగా నిర్వహించారు.అనేక వ్యాపార దుకాణాలలో లక్ష్మీపూజను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార దుకాణాలను అందంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలోని గ్రామదేవత కుందుర్పమ్మ దేవాలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, మహా మంగళహారతి లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు కొంగుబంగారంగా కొలిచే కుందుర్పమ్మదేవి ఆలయంలో దేవి ఆశీస్సులు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయంలో కుందుర్పమ్మా దేవిని ఆకు పూజ, రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు.



## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : దేశ రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ హిందూపురంలో స్థానిక పోలీసుశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రహమత్పూర్ సర్కిల్ నందు అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశం కోసం ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది అన్నారు. 1959వ సంవత్సరం నవంబర్ 21న విధి నిర్వహణలో ఉన్న పది మంది పోలీసులు ఒకే రోజున అసువులు బాసారు. ఆ మహోన్నత త్యాగాన్ని స్మరిస్తూ, ఆ రోజును అమరవీరుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నామని ఈ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని డి.ఎస్.పి కొనియాడారు. పోలీసులు నిరంతరం ప్రజల రక్షణ కోసం పనిచేస్తామని



అన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారి సమాచారాన్ని స్థానిక ప్రజలు ఎప్పటికప్పుడు ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలనీ ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో నేరాలను అదుపు చేయగలం ప్రజల భద్రతకు పోలీసులు నిత్యం కట్టుబడి ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ సీనియర్ నాయకుల్ని పరామర్శించిన సమన్వయకర్త మెట్టు

### లక్ష్మీ పూజ వేడుకల్లో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్నకు చెందిన శ్రీనివాస రైస్ మిల్లులో మంగళవారం జరిగిన లక్ష్మీ పూజ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. లక్ష్మీదేవి ఆశీస్సులతో సిరిసంపదలు, అష్ట ఐశ్వర్యాలు లక్ష్మీదేవి ప్రసాదించాలని మెట్టు ఆకాంక్షించారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు ఏ వన్ కాంట్రాక్టర్ కన్నారి జయరామిరెడ్డిని స్వగృహము నందు పరామర్శించి ఆరోగ్యం ఎలా ఉందని డాక్టర్ సలహా మేరకు ఆరోగ్యం చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, బద్రీనాథ్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు హళ్లి నాగరాజు, వేమన, రాయదుర్గం మండల వైఎస్ఆర్సిపి రూరల్ కన్వీనర్ రామాంజనేయులు, రాయదుర్గం పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్ రవీంద్రరెడ్డితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు మురిడి మురళి, ఆదిసద్గురు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే మాజీవితం అంకితం

### అమరవీరుల దినోత్సవంలో అర్బన్ సీఐ జయానాయక్




రాయదుర్గం, మేజర్ న్యూస్: విధినిర్వహణలో భాగంగా కుటుంబ సమస్యలను సైతం పటించుకోకుండా, ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేస్తున్నామని, ప్రజాసేవలో ఎంతోమంది తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని, అలాంటి అమరవీరులకు జోహార్లు అర్పించడం అందరి భాధ్యత అని అర్బన్ సీఐ జయానాయక్ పేర్కొన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు జోహార్లు అంటూ నినదించారు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ జయానాయక్ మాట్లాడుతూ పోలీసులు అనుక్షణం ప్రజాక్షేమం, రక్షణ కోసమే విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా దినదినగండం ప్రవర్ధమానం అన్న చందంగా కొన్ని సమయాల్లో అరాచకశక్తుల చేతుల్లో ప్రాణాలు సైతం పోలీసులు ఫణంగా పెట్టి అశువులు బాస్తున్నారన్నారు. ఈ ఒక్కరోజైనా విధినిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళి అర్పించి, వారి సేవలను స్మరించుకుని, వారి త్యాగాలను స్ఫురించుకోవడం కోసం అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించి, గౌరవవందనం గావించడం మనం వారికిచ్చే గౌరవం అన్నారు. పోలీస్ వ్యవస్థ లేకపోతే సమాజం అస్తవ్యస్థం కావడం తథ్యమన్నారు. ప్రజారక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మాకు ప్రజలు కూడా సహకారం అందిస్తే అసాంఘిక శక్తులు, అరాచక శక్తుల ఆటలు కట్టిస్తామన్నారు. తద్వారా శాంతియుత జీవనానికి దోహదం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎరుకుల సంఘం మండల అధ్యక్షుడు ములకనూర్ సుబ్బరాయుడు



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల ప్రజలకు రాజకీయ నాయకులకు అధికారులకు, అనధికారులకు కుల సంఘ నాయకులకు రైతు సంఘం నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎరుకల సంఘం మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు దీపావళి జరుపుకునే ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పిల్లలు పట్ల జాగ్రత్త వహించాలని ఇళ్లల్లో కాల్చు కూడదు కాళీ ప్రదేశాలలో బాన సంచాలను పేల్చాలని అలాగే పెట్రోల్ బంకుల దగ్గర గడ్డివాముల దగ్గర పాత గుడిసెలు సిలిండర్ల దగ్గర తాగి ఎట్లా పడితే అట్లా బాన సంచాలను పేల్చుకూడదని, దూరంగా కాల్చే విధంగా చర్యలు తీసుకోవాలని మొట్టమొదటిగా పెద్దలకు మనవి ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటే 100/112కి కాల్ చేసి మన ఎస్సై రాజేష్ తెలియజేయలని మండల అధ్యక్షుడు ములకనూరు సుబ్బరాయుడు ప్రజలకు తెలియజేశారు.

## శ్రీ మంజునాథ దేవాలయంలో మాస శివరాత్రి పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాల యంలో ప్రతి నెల మాస శివ రాత్రి కార్యక్రమాలు నిర్వహిం చడంలో భాగంగా సోమవారం మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. మాసశివరాత్రి సందర్భంగా శ్రీ మంజు నాథ స్వామి మూల విరాట్ కు ఉదయం నుంచి అభిషేకలు, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారికి మంగళహారతి నిర్వ హించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదము అందించారు. అలాగే సాయంత్రం స్వామివారికి, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి, పూజా కార్యక్రమంల అనంతరం వచ్చిన భక్తులకు దేవాలయం వారు అన్నదా నము కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. రాత్రికి భజన కార్యక్రములు నిర్వహించారు.

## వాహనాల బహిరంగ వేలం.

### - ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళి కిషోర్.



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో ఉన్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పలు కేసులలో సీజ్ చేసిన వాహనాలను వచ్చే శుక్రవారం రోజున బహిరంగ వేలం నిర్వహిస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మురళీ కిషోర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాల వేలంలో పాల్గొన్న దలచిన వారు ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చి వేలంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

# 80 ఏళ్లుగా నివాసముంటున్నాం..

పాపంపేట పరిరక్షణ సమితి సభ్యులు

## ఇప్పుడు వచ్చి బోర్డులు పెట్టి బెదిరిస్తారా ?

**చట్టపరంగా, పోరాటాల ద్వారా మా స్థలాలను కాపాడుకుంటాం**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములను కొనుగోలుచేసి...అన్ని పన్నులను ప్రభుత్వాలకు చెల్లించి...80 సంవత్సరాలుగా తాతలు, నాన్నల కాలం నుంచి ఇళ్లు నివాసముంటున్న మా స్థలాల్లో కొందరూ ఆరు నెలలుగా ఈ స్థలం మాదని.. బోర్డులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అనంతపురము రూరల్ మండలం పాపంపేట గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని బీజెఆర్ ఫంక్షన్ హాలులో పాపంపేటలో ఇళ్ల స్థలాలు ఉన్న ప్రజలందరి కలసి పాపంపేట పరిరక్షణ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ పాపంపేట గ్రామం ఇనాము భూమిగా 1964 వరకు రికార్డుల పరంగా, ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌గా గుర్తించబడ్డాయన్నారు. తదంతరం ఇనాము భూములను రద్దు చేసి.. పాపంపేట రైత్వారీ హక్కులు మార్పే ప్రక్రియ మొదలుకాగా, 1967లో అధికారిక బదిలీ ఉత్తర్వులు ఆధారంగా,,హక్కులు ఉన్న ఒక్కరికి రైత్వారీ పట్టాలు మంజూరు చేయబడ్డాయన్నారు. అప్పటి నుంచి ఈ ప్రాంతంలో భూములు కొనుగోలు చేసి వారు.. సెంటు నుంచి ఎకరాల వరకు కొనుగోలు చేసిన వారున్నారన్నారు. అందరూ కూడా లే ఔట్లు వేసుకుని ఇళ్లు కట్టుకుని..రహదారులు, మౌళిక సదుపాయాలు ఏర్పరచుకుని..క్రమక్రమంగా నేడు దాదాపు 15 వేల మంది పేదల నుంచి ఉద్యోగులు, వ్యాపారులు, వివిధ వర్గాల ప్రజలు నివాసముంటున్నామని తెలిపారు. అందరూ కూడా ఇళ్ల స్థలం నుంచి.. నిర్మాణం కోసం స్థోమత కొద్ది లక్షల రూపాయిలు కోట్ల రూపాయిలు ఇళ్లు కట్టుకుని ఏళ్ల తరబడి నివాసముంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2024 సంవత్సరం నుంచి పాపంపేట భూమి..మాదేనని...రద్దు చేసిన రిట్ పిటిషన్ బోర్డులు పెట్టి..వెంకట చౌదరి, శ్రీరాములు అనే వ్యక్తులు.. నివాసముంటున్న ప్రజలందరి భయభ్రాంతులకు...బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆనంద్‌ను కలసి వినతిపత్రం అందచేశామని, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఏళ్ల తరబడి నివాసముంటున్న మాకు న్యాయం చేయాలని సభ్యులు కోరారు. పాపంపేట భూముల పరిరక్షణ కోసం కలసి వచ్చే రాజకీయ పార్టీలను కలుపుకుని.. చట్టపరంగా.. పోరాటాల ద్వారా ఇళ్ల స్థలాలను కాపాడుకునేంత వరకు పోరాటం సాగిస్తామని పాపంపేట పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు.




## పోలీసు అమరవీరులను స్మరించుకుందాం

### అమరవీరుల సేవలు అజరామరం

**ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం**

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో తమ ప్రాణాలను లెక్కచేయకుండా అమరులైన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. మంగళవారం హీరేహాళ్ పోలీస్ స్టేషన్ ముందు పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని తన సిబ్బందితో కలిసి అమరవీరులను స్మరించుకుంటూ సెల్యూట్ చేసి నివాళులు అర్పించారు.. జోహార్ అమరవీరులంటూ నినాదాలు చేసారు. అనంతరం ఎస్ఐ మాట్లాడు తూ విధి నిర్వహణ లో ఎంతోమంది పోలీసులు అమరులైతే, వారి త్యాగ ఫలితమే నేటి పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆయన అన్నారు.. హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, పోలీసులు కృష్ణారెడ్డి, నాగరాజు, రంగారెడ్డి, మల్లికార్జున, రామాంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తిపై దాడికి పాల్పడిన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

**- జిల్లా కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో నిరసన**




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై దాడికి పాల్పడిన న్యాయవాది రాజేష్ కిషోర్‌పై సుమోటాగా కేసు నమోదు చేసి..చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏమ్మార్పీఎస్ఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి )అనంతపురము జిల్లా అధ్యక్షులు కోయిలదిన్నె చలపతి డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురము కలెక్టరేట్ వద్ద ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోయిలదిన్నె చలపతి మాట్లాడుతూ ఖజురాహోలో విష్ణుమూర్తి విగ్రహం పునఃనిర్మాణం విషయంలో తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టులో జస్టిస్ గవాయిని న్యాయవాది రాకేష్ కిషోర్ కోరగా,ఈ విషయం కోర్టు పరిధిలో రాదని..పురావస్తు శాఖ సంప్రదించాలని జస్టిస్ గవాయి సూచించారన్నారు. లేదు కోర్టు ద్వారానే తీర్పు ఇవ్వాలని న్యాయవాది రాకేష్ వాదించడంతో.. జస్టిస్ గవాయి విష్ణుమూర్తిని ప్రార్థించుకో అని తెలుపగా...కోపోద్రిక్తులైన న్యాయవాది రాకేష్ చెప్పును చీఫ్ జస్టిస్ విసిరివేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ దాడి రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పార్లమెంట్ వ్యవస్థపైనే చేసి దాడి అన్నారు. ఈ ఘటనపై రిటైర్డ్ న్యాయమూర్తితో విచారణ జరిపించి..కఠినంగా శిక్షించి.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్‌కు వారు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా యువజన అధ్యక్షుడు లక్ష్మన్న, కమిటి సభ్యులు నాగేంద్రబాబు, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బకాయిల చెల్లింపు విధానాన్ని ఖండిస్తున్నాం..

**1938 జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఏపీటీఎఫ్ ప్రాతినిధ్యాలు, ఫ్యాప్టో పోరాటం తర్వాత ప్రభుత్వం గ్రూప్ ఆఫ్ మినిస్టర్లతో, ఆ తర్వాత ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన తర్వాత ప్రధానంగా ఏర్పాటు చేయవలసిన పే రివిజన్ కమిషన్, బకాయిల చెల్లింపులను పక్కనపెట్టి కేవలం ఒక ఒకే ఒక్క డిఏ విడుదల చేశారు. ఇప్పటికే ఇది ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో చాలా అసంతృప్తిని నింపిందని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా ఫ్యాక్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. దీనికి తోడు ఇచ్చిన ఒకే ఒక్క డిఏ జీవో చాలా దారుణంగా ఉన్నదని, ఏపిటీఎఫ్ అభిప్రాయపడుతోందన్నారు. సర్వీస్ లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 19 నెలల బకాయిలు రిటైర్ అయ్యేనాటికి ఇస్తామనడం పెన్షన్లకు 2027-28 ఆర్థిక సంవత్సరంలో చెల్లింపు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అదేవిధంగా సిపిఎస్ వారికి ఇవ్వవలసిన 90 శాతం నగదు జమ గురించి ప్రస్తావన చేయకపోవడం సరైనది కాదని 60,61 జీవోలు సాంప్రదాయానికి విరుద్ధంగా ఉన్నాయని వెంటనే సదరు జీఓలను సవరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భక్తులకు అసౌకర్యం కలిగేలా ప్రవర్తించకండి..





**వీధి వ్యాపారులు రహదారుల పైకి రారాదు.. అర్బన్ సీఐ శివాంజనేయులు.**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భక్తులకు, ప్రజలకు అసౌకర్యం కలిగేలా ప్రవర్తించరాదని అర్బన్ సీఐ శివాంజనేయులు ఆటో డ్రైవర్లకు సూచించారు. శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల సందర్భంగా భక్తులు ఇప్పటినుంచే పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఆటో డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ ఆటోలను నిలబరాదని, నిబంధనలకు విరుద్ధంగా డ్రైవింగ్ చేయరాదని, భక్తులకు ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించరాదని సూచించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు ఇప్పటినుంచే తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. శ్రీ సత్య సాయి జనరల్ ఆసుపత్రి వద్ద నుంచి హనుమాన్ కూడలి వరకు ఆటోలు వన్ వే పాటించాలని, ఎక్కడపడితే అక్కడ రహదారులపై నిలపకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉన్నందున ఆటో డ్రైవర్లు భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఇష్టారాజ్యంగా ఆటోలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ ప్రాంతం నుంచి ఆంజనేయస్వామి కూడలి వరకు రహదారికి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు పార్కు చేయరాదని, ఫుట్ పాత్ పక్కన వ్యాపారులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యాపారులు ఎక్కువ సంఖ్యలో గంపలు, ట్రే లు ఏర్పాటుచేసి రహదారిని ఆక్రమించారని, ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు మాత్రమే ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహించుకోవాలని, ఫుట్ పాత్ పక్కన దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఫుట్పాత్ పై ఎలాంటి వస్తువులు ఉంచరాదని సూచించారు. మొదటిసారి అవగాహన కొరకు తెలియజేయడం జరుగుతుందని, మరోసారి రహదారిపై వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందిగా మారితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్టాండ్ ప్రాంగణంలోకి వెళ్లే ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుకాణాలను తొలగించాలని, ఈ విషయంపై ఆర్టీసీ అధికారులతో చర్చించి సూచిస్తామన్నారు. ఇప్పటినుంచి ట్రాఫిక్ పోలీసులతో పాటు హోమ్ గార్డులు పలువురు రహదారులపై పర్యటిస్తూ ట్రాఫిక్ కంట్రోల్ చేపడతారని, ట్రాఫిక్ సిబ్బంది సూచించిన మేరకు ప్రజలు, వ్యాపారులు నడుచుకోవాలని సీఐ శివాంజనేయులు పేర్కొన్నారు.

## ఉద్యోగులను మోసం చేసే జీవోలు రద్దు చేయాలి..

**భవిష్యత్ ఉద్యమాలకు ఉద్యోగ ఉపాధ్యాయులు సిద్ధం కావాలి..**

**గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివయ్య, రవీంద్రనాథ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు 2024 జనవరి నుండి ఇవ్వాల్సిన కరువు భత్యం 3.64 శాతం అక్టోబర్ నుండి చెల్లించాలని నిర్ణయం చేసింది. కానీ 2024 జనవరి నుండి చెల్లించాల్సిన 21నెలలు బకాయిలు ఉద్యోగులు రిటైర్ అయ్యాక చెల్లిస్తామని జీవో జారీ చెయ్యడం సరి కాదు.పెన్షనర్స్ కి 2027-28 సంవత్సరంలో చెల్లించాలని జీవో జారీ చేశారు.ఇటువంటి జీవో లు విడుదల చెయ్యడం అంటే ఉద్యోగుల ను మోసం చెయ్యడం లానే భావించాలి. సర్వీసు చేస్తున్న ఉద్యోగులకు అకౌంట్ లో తక్షణం జమ చెయ్యాలని,సిపిఎస్ ఉద్యోగులకు 90 శాతం నగదు, పెన్షనర్స్ కు తక్షణం నగదు చెల్లించాలని అరియర్ సంబంధించి జీవో ను సవరించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు గుజ్జుల శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఇటువంటి జీవో ల మూలంగా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని భవిష్యత్ లో సకాలంలో ప్రభుత్వాలు ఉద్యోగులకు డిఏ చెల్లించకుండా ప్రభుత్వాలు తాత్సారం చేసే వీలుంది కావున భవిష్యత్ ఉద్యమాలకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు.



## నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** వైద్య నారాయణుడు నాయీ బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధన్వంతరి జయంతి వేడుకలను నాయీ బ్రాహ్మణ సంఘం కళ్యాణదుర్గం త్యాగరాజ స్వామి మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయీ బ్రాహ్మణ రాయలసీమ సంక్షేమ సంఘం కన్వీనర్ ధనుంజయ, పట్టణ అధ్యక్షులు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయలసీమ కన్వీనర్ ధను%శీ%జయ మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల మూలాలలోనే వైద్యం దాగి ఉందన్నారు. ధన్వంతరి చూపిన మార్గంలో నాయీ బ్రాహ్మణులు పయనించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భావితరాలకు ధన్వంతరి యొక్క గొప్పతనం తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మల్లికార్జునస్వామి, యోగానంద, సోషల్ మీడియా మోహన్ ప్రకాష్, తిమ్మప్ప, సురేంద్ర, నాయకులు వెంకటరమణ లక్ష్మీనారాయణ చిన్నంపల్లి వెంకటేశులు, సుబ్బన్న మంజు వీరేష్ నారాయణస్వామి అంజిబాబు రుద్రేశ్, అనిల్ సురేష్ దొడగట్ట వెంకటేశులు ప్రసాద్ తిమ్మరాజు రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమావాస్య దీపం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ ఎల్ సి కెనాల్ వద్దనున్న కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత హనుమాన్ చాలీసా పఠించారు. భజన తర్వాత సాయంత్రం అమావాస్య దీపాన్ని వెలిగించారు. ప్రసాద దాతలు టీసి సరస్వతి, టీసీ జయచంద్ర రెడ్డి, పి. రమణ ల కు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యమంలా "కోటి సంతకాల సేకరణ"

### చురుకైన కార్యకర్తలకు యువజన విభాగం కమిటీల్లో చోటు

### వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం కళ్యాణదుర్గంలో యువజన విభాగంతో పాటు పలువురు స్థానిక నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ, పార్టీ యువజన విభాగం కమిటీలపై దిశానిర్దేశం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో తీసుకొచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేట్‌పరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతోందన్నారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసి, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు చేస్తున్నారన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పోరాటం చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే ర్యాలీల్లో యువజన విభాగం కీలక పాత్ర పోషించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం మోసాలపై ప్రజలకు చైతన్య చేయాలని తెలిపారు. అదేవిధంగా వైసీపీ బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. అనుబంధ విభాగాల్లో యువజన విభాగం కీలకంగా ఉండాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న కమిటీల్లో చురుకైన కార్యకర్తలను గుర్తించి యువజన విభాగంలో నియమించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిపని చేసే వారిని గుర్తించి నియోజకవర్గ సమన్వయకర్త, జిల్లా అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లి కమిటీల్లోకి తీసుకోవాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ఉన్న నాయకులందరినీ సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ రోజు కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్‌లో తప్పకుండా న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో కౌన్సిలర్ లక్ష్మన్న, కళ్యాణదుర్గం టౌన్ ప్రెసిడెంట్ సుధీర్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుకుల రాముమూర్తి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కైరేవు ప్రతాప్, తాలూకా అధ్యక్షుడు చరణ్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ ఓంకార్, విద్యార్థి విభాగం తాలూకా అధ్యక్షుడు అజయ్, విద్యార్థి విభాగం నేత షేక్షావలి, బిక్కీ హరి, బిసి సెల్ తిప్పేస్వామి, మున్సిపల్ కో%-%ఆప్షన్స్ సభ్యులు సల్లా మారుతీ, ప్రేమ్, బోరంపల్లి రాంరెడ్డి, కసిరామ్, బెరిల్ల రాజు, పాండు, మాజీ డీలర్లు రాజు, వంశీ, తేజ, అనిల్, పిట్లా అజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీ పప్పుశనగ విత్తనం అందించండి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రబీ సాగు ప్రారంభమై 20రోజులు కావస్తోందని, రాయితీపై రైతులకు పప్పు శనగ విత్తనాన్ని సకాలంలో అందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రి స్వామి రెడ్డి, పెన్నోహోబిలం మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎం అశోక్ కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, పట్టణ అధ్యక్షుడు ఈడిగ ప్రసాద్, నాయకులు బసవరాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏడిఏ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. సంబంధిత వినతిపత్రాన్ని ఎడిఎ ఎస్ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడుకి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రబీ సాగులో భాగంగా గత 25ఏళ్ల నుంచి ప్రభుత్వం రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తన పప్పు శనగను పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. గతంలో ప్రభుత్వాలు ఉరవకొండ మండలానికే 8వేల క్వింటాళ్ల సబ్సిడీ పప్పు శనగ విత్తనాన్ని రైతులకు పంపిణీ చేసేదని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి రైతు భరోసా కేంద్రాలను తీసుకొచ్చి వాటి ద్వారా రైతులకు సొంత గ్రామాల్లోనే రాయితీ విత్తనాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా రైతులకు రాయితీ పప్పు శనగ విత్తనాన్ని పంపిణీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని వైకాపా నాయకులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ఆమిద్యాల రాజేష్, కౌడికి గోవిందు, భీమ, కమ్మటి రామాంజనేయులు, నేరమెట్ల సర్పంచ్ యోగేంద్ర రెడ్డి, శంకర్, మారేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వాల్మీకి మహర్షి జయంతి మందరికి మనలోని చెడును విడిచి, సద్గుణాలతో జీవించడానికి ప్రేరణనిస్తుంది. ఈ మహోత్సవం సత్యం, దర్మం, ప్రేమ, క్షమ వంటి విలువలను మనుషుల్లో నాటడానికి ఒక ఆధ్యాత్మిక వేడుక గా నిలుస్తుంది. ఈ యన రచించిన రామాయణం మన జీవితానికి దిశా నిర్దేశం చేసే మార్గదర్శక గ్రంథం నిర్దేశం చేసే మార్గదర్శక గ్రంథం. మనిషి గతం ఎంత చెడ్డవడైనా, నిజమైన పశ్చాతాపం, సత్సంకల్పం ఉంటే దేవుడే మహర్షిగా మలుస్తాడు. రత్నాకరుడు పాప భారముతో రామ అని ఉచ్చరించలేక మార.. మార అని జపించసాగాడు. ఆ మార జపం కాలక్రమేన రామ మంత్రంగా మారింది. ఆ జపం లో ఆయన అంతగా లీనమై తేనెటీగలు, చీమలు ఆయన చుట్టూ గూడు కట్టాయి. కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఆ ధ్యానస్థితి నుండి బయలుదేరి మహర్షిగా రూపాంతరం చెందారు. ఆ గూడు వాల్మీకంలో నుండి పుట్టినందుకు ఆయనకు వాల్మీకి మార్చని ఆయనకు వాల్మీకి మహర్షి పేరు వచ్చింది. తర్వాత ఆయన శ్రీరాముడి జీవితాన్ని రామాయణం అని అద్భుతమైన కావ్యాన్ని రచించారు. మండల పరిధిలోని గోళ్ల గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు వాల్మీకి కుటుంబ సభ్యులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో వైయస్సార్సీపి రూరల్ కన్వీనర్ గోళ్ల సూర్యనారాయణ మాట్లాడుతూ వాల్మీకులు అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని, ఎస్టీ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఎస్టి సాధన తోనే వాల్మీకి పిల్లల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని దానిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పిల్లల భవిష్యత్తుకు విద్యతో బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హొటల్ తిప్పేస్వామి, కిషోర్, పవన్ అంజి, గోళ్ల గ్రామ వాల్మీకి బంధువులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## తాడిపత్రిలో నువ్వు వచ్చిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గలేదు..

### - చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గింది... - ఏఎస్పీపై జెసి ఫైర్




**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రిలో నువ్వు వచ్చిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గలేదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చిన తర్వాత క్రైమ్ రేట్ తగ్గిందని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ సర్కిల్లో గాంధీ విగ్రహం వద్ద పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. అనంతరం ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి తాడపత్రి లో క్రైమ్ రేట్ తగ్గిందని విలేకరుల సమావేశంలో ప్రస్తావించడం పై జేసీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఏ ఎస్పీని తాను ఎక్కడా చూడలేదన్నారు. రోహిత్ కుమార్ చౌదరి ఏ ఎస్పీగా పనికి రాడు..రాళ్ల దాడి జరుగుతుంటే ఇంట్లో కూర్చొని ఘర్షణ అంతా అయిపోయిన తర్వాత బయటకు వచ్చాడని ఆరోపించారు. నువ్వు బయటికి రావాలంటే ఎస్ఐ, సీఐ, కానిస్టేబుల్ లేనిది బయటికి రాలేవని సెటైర్లు వేశాడు. డీఎస్పీ చైతన్య కంటే నువ్వు పనికిరాని వాడివి.. మీ ఇంటి ముందు వచ్చి పడుకొని నిరసన తెలిపితే జవాబు లేదు అన్నారు. ఎస్పీని చూసి మౌనంగా ఉన్నాను అని లేదంటే మీ ఇంట్లోకి దూరే వాడిని అని ఆయన అన్నారు. గత ఐదేళ్లు ఎన్నో బాధలు పడ్డామని, ప్రతి చిన్న విషయంలో కేసులు పెట్టారని ఆరోపించారు.